తీన్మార్
తెలుగు దినపత్రిక

# చలికాలంలో వచ్చే వ్యాధులు

శీతాకాలం ప్రారంభమైంది. చలి తీవ్రత రోజు రోజుకు పెరుగుతున్నది. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి పిల్లల నుండి పెద్దల వరకు గజగజ వణుకుతున్నారు, చలితో ఇబ్బందిపడుతున్నారు. ఇక చలికాలంలో ప్రధానంగా స్వైన్ ఫ్లూ, న్యుమోనియా విజృంభిస్తాయి. న్యుమోనియా చాపకింద నీరులా వ్యాపిస్తుంది. ఆస్పత్రులలో రోగుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతున్నది. ముఖ్యంగా చిన్నారులపై ఈ వ్యాధి ప్రభావం అధికంగా ఉంది. రోజూ వందలాది మంది బాధితులు ఆస్పత్రులకు వస్తున్నారు. 70% వైరస్‌ల వలన, 30% బాక్టీరియా ప్రభావంతో ఈ వ్యాధి వ్యాపించే అవకాశం ఉందని వైద్యులు చెబుతున్నారు.
ఇవే కాకుండా ఆస్తమా, సిఒపిడి, బ్రాంకైటిస్ తదితర ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే వారికి వాతావరణ మార్పుల వల్ల మరిన్ని సమస్యలు వస్తున్నాయి. చలికాలం వచ్చిందంటే చాలు న్యూమోనియా, స్వైన్‌ఫ్లూ వంటివి విజృంభించే అవకాశాలు మెండుగా వున్నాయి. అయితే కొన్ని ముందస్తు జాగ్రత్తలతో వీటి ముప్పు తప్పించుకోవచ్చు. మనల్ని మనం రక్షించుకోవచ్చు. తీవ్రమైన చలి వల్ల న్యుమోనియా పెరుగుతుంది. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడమే స్వైన్‌ఫ్లూ, న్యుమోనియా వ్యాధులు పెరగడానికి ప్రధాన కారణమని వైద్యులు చెబుతున్నారు. ఆహారం, తాగే నీటి ద్వారా అంటువ్యాధులు సోకే ప్రమాదం ఎక్కువ. వేడిగా వున్నప్పుడే ఆహారం తీసుకోవాలి. ఎల్లప్పుడూ గోరువెచ్చని నీటిని తాగాలి. ముఖ్యం గా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారి విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నెలలు నిండని శిశువులు, అప్పుడే పుట్టిన పిల్లలను తాకే ముందు వ్యక్తిగత శుభ్రతలను పాటించాలి. 65 ఏండ్లు పైబడితే వ్యాధి నిరోధక శక్తి క్షీణిస్తుంది. కావున వీరిలో ఏ రకమైన న్యుమోనియా వచ్చినా ప్రమాదం కలుగుతుంది. స్వైన్‌ఫ్లూ అధికంగా విస్తరిస్తున్న నేపథ్యంలో గుంపుల్లోకి వెళ్ళకపోవడం మంచిది. తుమ్మినా, దగ్గినా చేతి రుమాలు గాని, కర్చీఫ్‌ను గాని అడ్డం పెట్టుకోవాలి. బయటి నుండి ఇంట్లోకి వచ్చే ముందు కాళ్ళు చేతులు కడుక్కోవాలి. మరుగుదొడ్లు వినియోగించిన తరువాత, భోజనం చేసే ముందు కాళ్ళు చేతులు కడుక్కోవాలి. దీర్ఘకాలిక వ్యాధులుతో బాధపడుతున్నవారు ఈ వ్యాధులకు సంబంధించిన టీకాలు తీసుకోవడం మంచిది. తరచూ దగ్గు వస్తుంది. దగ్గేటపుడు చాతిలో నొప్పితో పాటు శ్వాస తీసుకోవడం కష్టంగా ఉంటుంది. శారీరకంగా బలహీనపడతారు. న్యుమో అంటే గాలి. న్యూమోన్స్ అంటే ఊపిరితిత్తులు. ఐటిస్ అంటే ఇన్ఫెక్షన్ అందుకే న్యుమోనియా లేదా న్యుమోనైటిస్ అనే పేరు వచ్చింది. ఈ వ్యాధుల వల్ల జ్వరం, చలి, ఒంటినొప్పులు ఎక్కువగా వుంటాయి. సాధారణంగా శ్వాసరేటు నిమిషానికి 12 ఉండాలి. కాని న్యుమోనియా వ్యాధిగ్రస్థుల్లో 25 నుండి 30 వరకు ఉంటుంది. ఇన్ఫెక్షన్ తర్వాత స్పందన రేటు 100/60 కన్నా తక్కువగా ఉంటుంది. ఆక్సిజన్ శాతం కూడా తగ్గిపోయి సాధారణంగా ఉండాల్సిన 98 కన్నా తక్కువ అవుతుంది. మన శరీరంలో సాధారణంగా 7- 11 వేల తెల్లరక్త కణాలుంటాయి. కాని న్యుమోనియా వ్యాధికి గురైన వ్యక్తిలో 30 వేల కణాల వరకు పెరిగిపోతుంది. గత కొంత కాలంగా 14 డిగ్రీల కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గం. వరకు చలి వణికిస్తుంది. ఈ నేపథ్యంలో పిల్లలు, పెద్దలు బయటకు రాకపోవడమే మంచింది. పిల్లలకు స్కూళ్ళకు పంపే ముందు వేడిమి దుస్తులు, ఉన్ని దుస్తులు, షూ, చేతికి గ్లౌజులు ధరించేలా చూడాలి. కాచి చల్లార్చిన నీటిని, పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలి. ఉదయాన్నే లేచి నడకకు వెళ్ళడం నగరాలు, పట్టణాల్లో సాధారణం. అయితే మిగతా కాలాలతో పోల్చితే శీతాకాలంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. ఉదయం 6 నుండి 8 గం. మధ్య పొగమంచుతో కాలుష్యం కలిసి ఉంటుంది. బాగా ఎండ వచ్చే వరకు అదే పరిస్థితి. ఉదయం పూట నడకకు వెళ్ళేవారు దీనిని పీల్చడం ద్వారా శ్వాసకోశ సమస్యల బారినపడే ప్రమాదం ఉంది. ఈ 3 నెలలు ఉదయం 7.30 తర్వాతే నడకకు వెళ్లడం మంచిది. ముక్కు, చెవులు, ముఖం కప్పేలా మంకీ క్యాపులు ధరించడం, చేతులకు గ్లౌజులు వేసుకోవడం మంచిది. నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు, అపుడే పుట్టిన శిశువులు, అయిదేళ్ళలోపు చిన్నారులు, గర్భిణులు, అవయవ మార్పిడి చేసుకున్నవారు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్నవారు జాగ్రత్తగా ఉండాలి. అత్యంత అప్రమత్తతతో మెదలాలి. అలాగే కొన్ని ఆహార నియమాలను కూడా పాటించాలి. సీజన్లు మారినప్పుడల్లా సహజంగానే మనకు పలు రకాల సమస్యలు వస్తుంటాయి. అయితే చలికాలంలో శ్వాసకోశ సమస్యలతో పాటు జీర్ణ సమస్యలు కూడా వస్తుంటాయి. మలబద్దకం వస్తుంటుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. దీంతో పాటు కొందరు చలికి తట్టుకోలేకపోతుంటారు. అలాంటి వారు ఈ సీజన్‌లో ఆహార నియమాలు పాటించాలి. దీంతో చలి నుంచి బయట పడడమే కాదు, సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. అలాగే జీర్ణ సమస్యలు ఉండవు. చిలగడ దుంపలను ఉడికించి వాటిపై ఉప్పు, మిరియాల పొడి చల్లుకుని అలాగే తినవచ్చు. లేదంటే కూర రూపంలోనూ తీసుకోవచ్చు. కొందరు వీటిని పచ్చిగానే తినేస్తారు. వీటిని తినడం వల్ల శరీరం వెచ్చగా కూడా ఉంటుంది. చలికాలంలో వచ్చే శ్వాసకోశ వ్యాధుల నుంచి దానిమ్మ మనకు రక్షణనిస్తుంది. శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఎర్ర రక్తకణాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు, పాస్ఫరస్ సమృద్ధిగా ఉంటాయి. గుండె సంబంధ వ్యాధుల నుంచి రక్షణనిస్తుంది. ఈ సీజన్‌లో తినదగిన పండ్లలో దానిమ్మ ఒకటి. పాలకూరలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఈ కాలంలో మనకు సంక్రమించే వ్యాధుల నుంచి కాపాడతాయి. ఇది రక్తం పెరగడానికి దోహద పడుతుంది. కాల్షియం ఎక్కువగా ఉండడం వల్ల ఎముకలకు బలం చేకూరుతుంది. కండరాలు సులభంగా కదులుతాయి. బిగుసుకోవు. ప్రతి రోజూ పాలకూరను తింటుంటే సీజనల్ వ్యాధుల నుంచి సుర క్షితంగా ఉండవచ్చు. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. చలికాలంలో రాత్రే కాదు పగటి పూట కూడా వాతావరణం చల్లగానే ఉంటుంది. దీంతో శరీర ఉష్ణోగ్రత క్రమబద్ధంగా ఉండదు. అయితే నువ్వులతో చేసిన ఆహార పదార్థాలను తీసుకుంటే శరీరంలో వేడి పెరిగి శరీర ఉష్ణోగ్రత ఒకే స్థాయిల్లో ఉంటుంది. ఇలా ఉండడం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అంతేకాదు నువ్వులతో చేసిన ఆహార పదార్థాలను తినడం వల్ల ఐరన్, కాల్షియం, మాంగనీస్, మెగ్నిషియం, కాపర్ వంటి పోషకాలు ఎన్నో మనకు లభిస్తాయి.

# పోలి పాడ్యమి రోజున పులి సందీప్ రెడ్డి ప్రత్యేక పూజలు

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి**

**- కౌన్సిలర్ నూకల సుగుణ**



నేరేడుచర్ల, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): కార్తీక మాసం చివరి రోజైనా పులి పాడ్యమి రోజున స్థానిక శివాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ పదో వార్డు కౌన్సిలర్ నూకల సుగుణ ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త రాచకొండ రామకోటేశ్వరరావు దంపతులు పట్టణ అధ్యక్షులను మరియు కౌన్సిలర్లు ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఆలయ పూజారి శివయ్య శాస్త్రి ప్రత్యేక అభిషేకాలు పూజలు చేసి తీర్థప్రసాదాలు అంద చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు అందిస్తుందని, అలాగే హుజూర్నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉత్తంకుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించి నందుకు పట్టణ మండల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తం మంత్రి కావడం నియోజకవర్గం అడుగులు బాటలు వేయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ పద్ధతిని అమలు చేయాలి

**- మండల అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాస్**

పాలకవీడు, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): బుధవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పాలకవీడు మండల శాఖ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన మండల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం లోనైనా ఉపాధ్యాయ సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ, విద్యారంగానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న అన్ని బిల్లులు క్లియర్ చేయాలని, గత ప్రభుత్వం పిఆర్సి ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల ఇప్పటికీ పిఆర్సి అందలేదుఅని, పిఆర్సి ని వెంటనే విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డిఏలు ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో 200 యూనిట్లు ఉచిత విద్యుత్ గృహ అవసరాలకు అమలు చేస్తున్న ప్రభుత్వం, ప్రభుత్వ పాఠశాలలకు కూడా ఉచితంగా విద్యుత్ అందించి, పెండింగ్ బిల్లు రద్దు చేయాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు పారిశుద్ధ్య కార్మికులను నియమించాలని, మధ్యాహ్న భోజన బిల్లులు, కార్మికుల వేతనాలు వెంటనే చెల్లించాలని పత్రికా ముఖంగా ప్రభుత్వానికి విన్నవించారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యక్షులు రామానుజం, రమాదేవి, కోశాధికారి వరప్రసాద్, సీనియర్ నాయకులు సైదులు, వెంకటేశ్వరరావు, ఉపేందర్, నవీన్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.



# నిత్యమాలధరుడు బాబ్జి గురుస్వామి మృతి

**- ఐదువేల రూపాయల ఆర్థిక సహాయం అందజేత**



రామన్నపేట, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): జగ్గయ్యపేట గ్రామానికి చెందిన నిత్యమాలధరుడు శ్రీశ్రీశ్రీ బాబ్జి గురుస్వామి అకాల మృతి చింతిస్తూ రామన్నపేట మండలానికి చెందిన అయ్యప్ప భక్త బృందం మృతదేహంపై పూలమాల వేసి కన్నీటి నివాళులర్పిస్తూ ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. బాబ్జి గురుస్వామి మృతిని అయ్యప్ప దీక్షాపరులు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జీర్ణించు కోలేకపోతున్నారు. దైవ సమానులైన బాబ్జి గురుస్వామి పార్థియాదేహాన్ని చూడడానికి మాల ధారణ లో ఉన్నటువంటి భక్త బృందం అంత్యక్రియల్లో పాల్గొనలేక పోతున్నామని మనోవేదనతో చింతిస్తున్నారు. ప్రతి అయ్యప్ప దీక్షపరుడు బాబ్జి గురుస్వామిని చివరిసారిగా చూడలేని పరిస్థితిలో ఉండి మనోవేదనతో కన్నీటి పర్వతమవుతున్నారు. గురు స్వామి పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని, ఆ హరిహర పుత్రుడు అయ్యప్ప స్వామిని ప్రతి మాలాదారుడు వేడుకుంటున్నారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో వనం భాస్కర్, లవణం ఉపేందర్, వడ్లకొండ లక్ష్మమ్మ నరసింహ, కసిరెడ్డి ఇంద్రారెడ్డి, చోల్లేటి పాండురంగ చారి, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీలలో శ్రీ సాయి ప్రశాంతి స్కూల్ విద్యార్థుల ప్రతిభ



భువనగిరి జిల్లా ప్రతినిధి, 13(తీన్మార్ న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కృష్ణాజిల్లా నందిగామలో నాలుగవ జాతీయస్థాయి కుంగుపు, కరాటే పోటీలలో పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి స్కూల్ కు చెందిన విద్యార్థులు అండర్ 12 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ తో పాటుగా ప్రశంసా పత్రం పొందినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ తోటకూర యాదయ్య యాదవ్ తెలిపారు. డిసెంబర్ 4వ తేదీన జాతీయస్థాయి కుంగ్ ఫు, కరాటే పోటీలలో ప్రశాంతి స్కూల్ కు చెందిన ఎనిమిదవ తరగతి విద్యార్థులు తోగరు జస్వంత్ శర్మ అండర్ 12 విభాగంలో గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రం గెలుపొందినట్లు తెలిపారు. ఆరవ తరగతికి చెందిన తోగరు వర్షిని అండర్ -10 విభాగంలో గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రం గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ యాదయ్య మాట్లాడుతూ ఇద్దరు విద్యార్థులు చదువుతూ చదువుల తో రాణిస్తూ మార్చే లార్ట్స్ లో గెలుపొందినందుకు అభినందనలు తెలుపుతూ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు ముందు ముందు భవిష్యత్తులో బాగా రాణించాలని ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని కోరారు. కాగా ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ జాతీయస్థాయిలో పొందడం పట్ల పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**- రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ అజయ్ మిస్రా**



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): మోటకొండూరు మండలం, పిట్టలగూడెం ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధలకు ఉచిత వైద్య శిభిరం నిర్వహించి మందులను అందజేశారు. అనంతరం గూడెం లో తిరిగి వారి జీవనవిధానం మరియు ప్రభుత్వం నుంచి వారికి అందుతున్న పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు. నివసించటానికి గూడుకూడ సరిగా లేని వారికి 45 గుడిసెల పై టాటి పత్రీలను, మరియు వృద్ధులకు చలికాలంలో చలివేయకుండా ఉండేందుకు 48 మందికి రగ్గులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ అజయ్ మిస్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆరన మాట్లాడుతూ రెడ్ క్రాస్ కు రాష్ట్ర కేంద్ర ప్లభుత్వాలు అప్పగించిన పనులను దిగ్విజయంగా ప్రజల్లోకి తీసుకెల్లడమేకాకుండా ప్రజలను చైతన్య వంతులను చేస్తున్నారని అందుకు సహకరించిన సభ్యులందరిని అబినందించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ లక్ష్మీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ జిల్లా లో ఇప్పటివరకు 16 క్యాంపు లను పూర్తి చేశామని తెలిపారు. డివిజన్ చైర్మన్ సిద్ది వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి జిల్లా లోఇప్పటివరకు నిర్వహించిన క్యాపులకు సహకరించిన డాక్టర్ విజయ్ మరియు వైరి వైద్య బృందంకు, రెడ్ క్రాస్ సభ్యుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర సిఈఓ మదన్ మోహన్ మాట్లాడుతూ యాదాద్రి జిల్లా అభివృద్ధి కి రెడ్ క్రాస్ ఎల్లప్పుడూ ముందంజలో ఉంటుంది అన్నారు.



ఈ కార్యక్రమంలో స్వర్ణ లత, దిడ్డి బాలాజీ, అంజయ్య, జంపాల అంజయ్య ,శ్రీనివాస్, హమీద్, ఉపేధర, స్పందన, రేణుకా, మోత్కూరు రెడ్ క్రాస్ చైర్మన్ ఓ. సత్యనాద్, సెక్రటరీ మంగేష్, ముప్పవెంకట్ రెడ్డి, అనిల్, బాలంల మధు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేముల వీరేశం కి ఘనంగా సన్మానం



**- సత్కరించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్**

రామన్నపేట, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి నకిరేకల్ నియోజకవర్గం నుండి పోటీచేసి రాష్ట్రంలోనే పార్టీలో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే వేముల వీరేశమును ఈరోజు నకిరేకల్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు కలసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ జమీరొద్దిన్, వార్డు సభ్యులు లేంకల ప్రవీణ్, లవణం సాయి, ఎదుగాని శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే బీర్లకు మంత్రి పదవి రావాలని ప్రత్యేక పూజలు



రాజాపేట, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): ఆలేరు ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన బిర్లా ఐలయ్యకు మంత్రి పదవి రావాలని ఆకాంక్షిస్తూ బుధవారం మెదక్ జిల్లా ఏడుపాయల వన దుర్గా భవాని ఆలయంలో జాల గ్రామ ఉపసర్పంచ్ గంధమల నర్సింహులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పదవి వస్తే భవానీ మాతాకు 101 కొబ్బరికాయలతో మొక్కులు చెల్లించుకుంటామన్నారు. మంత్రి పదవి వచ్చేలా కరుణించు తల్లి అని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకుడు దొబ్బల గణేష్, తదరులు ఉన్నారు.

# గిరిజన ఎమ్మెల్యేల ఆత్మీయ సత్కార సభను విజయవంతం చేయండి

**- గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కేళవత్ మధు నాయక్**



పాలకవీడు, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన 12 మంది గిరిజన ఎమ్మెల్యే లను ఈనెల 16న రవీంద్రభారతిలో గిరిజన ఉద్యోగ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార సభను ఏర్పాటు చేసినట్టు గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి కేళవత్ మధు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన జాతి ప్రజాప్రతినిధులను సత్కరించుకోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని, గెలుపొందిన ఎమ్మెల్యేలు గిరిజన జాతీ అభివృద్ధి కోసం పాటుపడాలని అదేవిధంగా లంబాడా జాతికి చెందిన ఎమ్మెల్యేకు గిరిజన సంక్షేమ శాఖమంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి మంత్రి బట్టి విక్రమార్క తో పాటు అన్ని శాఖల మంత్రులకు ఆహ్వానించమన్నారు. ఈ కార్యక్రమాన్ని అన్ని గిరిజన ఉద్యోగుల విద్యార్థి సంఘాలు మరియు మేధావులు ఏక తాటిపై వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

# బ్రిలియంట్ పాఠశాల విద్యార్థికి కుంగ్ ఫు అండ్ కరాటే లో గోల్డ్ మెడల్



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలోని బ్రిలియంట్ పాఠశాలలో చదువుతున్న ఏడవ తరగతి విద్యార్థి టి శ్రీరామ్ ఈ నెల 10వ తేదీన కృష్ణాజిల్లా నందిగామలో నిర్వహించిన 4 th నేషనల్ లెవెల్ కుంగ్ ఫు అండ్ కరాటే లో ఓపెన్ ఛాంపియన్ షిప్ లో గోల్డ్ మెడల్ సాధించారు. ఆ పాఠశాల ప్రిన్సిపాల్ నక్క కృష్ణయ్య అభినందించారు. ఇంకా ముందు ముందు మరెన్నో పథకాలు సాధించాలని కోరుతూ ఇన్చార్జి పీ. మాధవి, రాణి, ముంతాజ్, అశోక్, మాధవి, రాజు, దీప, హమీద్, లక్ష్మీ, పూజ, భానుప్రియ, శ్వేతా, కరాటే మాస్టర్ జే సందీప్, శ్రీశైలం, స్రవంతి, సన తదితర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు.

# ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు న్యాయాన్ని అందించడంలో జాప్యం

## – ఏళ్లు గడుస్తున్నా న్యాయం కోసంలైంగిక వేధింపుల బాధితుల ఎదురుచూపులు

ఖమ్మం బ్యూరో చీఫ్, (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వ పటిష్టమైన విధానం మరియు ఆర్థిక నిబద్ధత ఉన్నప్పటికీ, భారతదేశంలో జనవరి 31, 2023 వరకు ఫాస్ట్ ట్రాక్ స్పెషల్ కోర్టులలో ఎఫ్టిఎస్సి లు 2,43,237 పోక్సో కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. అంతేకాకుండా, ఈ సుదీర్ఘ జాబితాలో కొత్త కేసులేవీ జోడించబడనప్పటికీ, ఈ బ్యాక్‌లాగ్‌ను క్లియర్ చేయడానికి దేశం కనీసం తొమ్మిదేళ్లు పడుతుంది. ఇంతలో, పెండింగ్‌లో ఉన్న పోక్సో కేసులను క్లియర్ చేయడానికి తెలంగాణ సుమారు 8 సంవత్సరాలు పడుతుంది. 2022లో, నేరారోపణకు దారితీసిన కేసుల సంఖ్య జాతీయంగా కేవలం 3 శాతం మాత్రమే. ఇది చాలా ఇతర ఆశ్చర్యకరమైన సంఖ్యలు మరియు సంబంధిత ప్రశ్నలతో పాటు, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ విడుదల చేసిన పరిశోధనా పత్రం, 'భారతదేశంలో చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ కేసుల్లో జస్టిస్ డెలివరీ మెకానిజమ్స్ యొక్క సమర్థత యొక్క విశ్లేషణ'లో విడుదల చేయబడింది. ఈ పరిశోధనా పత్రాన్ని ఇండియా చైల్డ్ ప్రొటెక్షన్ ఫండ్ తయారు చేసింది. ఈ రెండు బాల్య వివాహ రహిత భారతదేశం యొక్క సంకీర్ణ భాగస్వాములు. బాలలపై లైంగిక వేధింపుల బాధితులకు న్యాయం చేసేందుకు ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలను ఏర్పాటు చేయాలని 2019లో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నప్పటికీ, ప్రభుత్వం ఏటా కోట్లలో నిధులు వెచ్చిస్తున్నప్పటికీ, ఈ పత్రం యొక్క ఫలితాలు దేశ న్యాయ వ్యవస్థ యొక్క సమర్థతపై భారీ ప్రశ్నార్థక గుర్తుగా మారాయి. ప్రతి బిడ్డకు న్యాయం జరిగేలా చూడాలి. 2023 జనవరి నాటికి పోక్సో కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 10,605 ఉన్నందున లైంగిక వేధింపులకు గురైన చిన్నారులు న్యాయం కోసం 2031 సంవత్సరం వరకు వేచి ఉండాల్సి ఉంటుందని పరిశోధనా పత్రం పేర్కొంది. ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానాలు (ఎఫ్టిఎస్సి లు) లైంగిక నేరాలకు సంబంధించిన కేసుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసే ప్రాథమిక లక్ష్యంతో ప్రత్యేక కోర్టులు, ముఖ్యంగా లైంగిక నేరాల నుండి పిల్లల రక్షణ (పోక్సో )చట్టం కింద ఉంటాయి. 2019లో ఏర్పాటైన, కేంద్ర





ప్రభుత్వం 1900 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్ కేటాయింపులతో కేంద్ర ప్రాయోజిత పథకం (సిఎస్ఎస్) 2026 వలె ఎఫ్టిఎస్సి ల కొనసాగింపును ఇటీవల ఆమోదించింది. ఈ పథకం అటువంటి కేసుల విచారణను ఒక సంవత్సరంలోపు పూర్తి చేయడానికి చట్టపరమైన ఆదేశాన్ని అందించాల్సి ఉంది మరియు ఇంకా విచారణలో ఉన్న మొత్తం 2,68,038 కేసులలో 8,909 కేసులకు మాత్రమే శిక్ష పడింది. బాలలపై లైంగిక వేధింపులకు గురైన బాధితులు మరియు వారి కుటుంబాలు చట్టపరమైన ప్రక్రియలో ఎదుర్కొనే బాధ మరియు బాధల గురించి మాట్లాడుతూ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాద్ ఇలా అన్నారు, “బాధితులు మరియు వారి కుటుంబాల బాధ మరియు గాయం ఊహించలేనిది . ఇది కాకుండా, న్యాయం కోరుతూ కుటుంబాలు సాగించాల్సిన కష్టమైన మరియు కష్టమైన ప్రయాణం తరచుగా భరించలేని బాధాకరమైనది. ఇది ప్రతిరోజూ దుర్వినియోగం యొక్క భయానకతను తిరిగి పొందడం మరియు వివరించడం లాంటిది. వారి బాధ నుండి బయటపడే ఏకైక మార్గం వీలైనంత త్వరగా న్యాయం చేయడం ఖమ్మం జిల్లాలో గత మూడేళ్లుగా నమోదవుతున్న బాలల లైంగిక వేధింపుల కేసుల తీరును పరిశీలిస్తే 2020–2021లో97,2021–2022లో 115 మరియు 2022–2023లో 126పోక్సో కేసులు నమోదు అయ్యాయి. బాలలపై లైంగిక నేరాలు పెరుగుతూనే వస్తున్నాయి ఇది ఎంత మాత్రం సహించరానిది కావున మనమంతా కలిసికట్టుగా సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ అప్రమత్తంగా ఉంటూ బాలలపై లైంగిక నేరాలు జరగకుండా చూడడం సామాజిక బాధ్యతగా తక్షణ కర్తవ్యం గా నిర్వహించాలని పిలుపునిచ్చారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ద్వారా ఖమ్మం జిల్లాలో నిరంతరం గ్రామస్థాయిలో మండల స్థాయిలో మరియు జిల్లాస్థాయిలో అవగాహన కార్యక్రమాల ద్వారా బాలలపై లైంగిక దాడులను అరికట్టడానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పును ఉటంకిస్తూ, బాల్యవివాహం అనేది బాల్య అత్యాచారం అని, 2011 జనాభా లెక్కల ప్రకారం, ప్రతిరోజూ 4,442 మంది మైనర్ బాలికలకు వివాహాలు జరుగుతున్నాయని, అంటే ప్రతి నిమిషానికి ముగ్గురు పిల్లలు బాల్య వివాహాల్లోకి నెట్టబడుతున్నారని నివేదిక పేర్కొంది. అయితే, నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో తాజా లెక్కల ప్రకారం రోజుకు మూడు బాల్య వివాహాలు మాత్రమే నమోదవు



తున్నాయి. దృఢమైన విధానం, కఠినమైన చట్టాలు మరియు తగినంత ఆర్థిక నిబద్ధత ఉన్నప్పటికీ, నేరారోపణ యొక్క మైనస్ రేటు తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని నొక్కిచెప్పారు, ఐసిపిఎఫ్ వ్యవస్థాపకుడు భువన్ రిభు, “చట్ట స్ఫూర్తిని ప్రతి బిడ్డకు న్యాయంగా మార్చాల్సిన అవసరం ఉంది. . పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడిన వారిలో కేవలం 3 శాతం మంది మాత్రమే దోషులుగా నిర్ధారించబడినప్పుడు చట్టపరమైన ప్రతిబంధకం ఉండదు. పిల్లలందరినీ రక్షించడానికి, పిల్లలు మరియు వారి కుటుంబాలకు రక్షణ కల్పించడం, పునరావాసం మరియు పరిహారం పొందడం మరియు దిగువ కోర్టులలో విచారణ మరియు హైకోర్టులు మరియు సుప్రీంకోర్టులలో తదుపరి అప్పీళ్లతో సహా కాలపరిమితితో కూడిన చట్టపరమైన ప్రక్రియను నిర్ధారించడం అత్యవసరం. పైలింగ్ బ్యాక్‌లాగ్‌ను క్లియర్ చేయడంతో పాటు పిల్లల లైంగిక వేధింపుల బాధితులకు సకాలంలో మరియు పిల్లల–స్నేహపూర్వకంగా న్యాయం జరిగేలా చూసేందుకు, పరిశోధనా పత్రం కొన్ని సంబంధిత సిఫార్సులను అందించింది.ముందుగా, అన్ని ఎఫ్టిఎస్సి లు పనిచేయాలి మరియు వాటి పనితీరు యొక్క అవుట్‌పుట్–ఆధారిత



పర్యవేక్షణ కోసం బలమైన ఫ్రేమ్‌వర్క్ ఉండాలి. అంతేకాకుండా, పోలీసు సిబ్బంది నుండి న్యాయమూర్తుల వరకు మొత్తం ఎఫ్‌టిఎస్‌సి సిబ్బందిని ఈ కోర్టులకు ప్రత్యేకంగా జతచేయాలి, తద్వారా వారు ఈ కేసులను ప్రాధాన్యత ఆధారంగా తీసుకోవచ్చు. కేసుల బ్యాక్‌లాగ్‌ను క్లియర్ చేయడానికి మరిన్ని ఎఫ్టిఎస్సి లను ఏర్పాటు చేయాలని పరిశోధనా పత్రం మరింత సిఫార్సు చేస్తోంది. అంతేకాకుండా, ఎఫ్టిఎస్సి ల డ్యాష్‌బోర్డ్ పారదర్శకత కోసం పబ్లిక్ డొమైన్‌లో ఉండాలి.

చట్టం మరియు న్యాయ మంత్రిత్వ శాఖ, మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో డేటా ఆధారంగా ఈ నివేదిక రూపొందించబడింది.

# సర్పంచ్ ల ఎన్నికలు ఒక సంవత్సరం గడవు పెంచాలి



హైదరాబాద్, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా కార్యదర్శి ఎలిమినేటి కృష్ణ రెడ్డి శనివారం రోజున పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క ను మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపి, విజ్ఞప్తి చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కారణంగా అనేక అభివృద్ధి పనులు పెండింగ్ లో పడ్డాయి తెలిపారు దాని మీద దూర దృష్టి పెట్టాలి అని కోరారు. ఎన్నికలు కారణంగా అనేక బిల్లు లు పెండింగ్ పడ్డాయి అని తెలిపారు. ఒక సంవత్సరం గడువు పెంచితే గ్రామాలలో పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ లో ననం పద్మ కృష్ణ, తంగెళ్లపల్లి కల్పన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



భువనగిరి, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): యాదగిరిపల్లి మూడోవ వార్డు లో రుద్ర బోయన వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి పరామర్శించి రూ.5000/– రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరిగుట్ట ప్రధాన కార్యదర్శి శిఖ శ్రీనివాస్, గౌటి సదానద్, సుదగాని కృష్ణ, తుపాకుల సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోరుకొండ సైనిక పాఠశాలలో ప్రవేశానికై ప్రకటన

## – జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా

భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): 2024 – 25 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విజయనగరం జిల్లా కోరుకొండ సైనిక పాఠశాలలో 6 వ తరగతి, 9 వ తరగతులలో ప్రవేశానికై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ప్రకటనను వెలువరించిందని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే నేడొక ప్రకటనలో తెలిపారు. దీని ప్రకారం ఆరవ తరగతిలో బాల బాలికల ప్రవేశం కొరకు 10 నుండి 12 సంవత్సరాల వయసు 31.03. 2024 వరకు ఉండి 5వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని, 9వ తరగతిలో బాలబాలికల ప్రవేశం కొరకు 13 నుండి 15 సంవత్సరాల వయసు 31.03. 2024 వరకు ఉండి 8వ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపారు. జనరల్, ఎక్స్ సర్వీస్ మెన్, రక్షణ దళాల్లో పని చేయువారు, ఓబిసి విద్యార్థుల ప్రవేశ పరీక్ష ఫీజు 650 రూపాయలుగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 500 రూపాయలుగా నిర్ణయించారని తెలిపారు. https://exams.nta.ac.in/AISSEE అనే వెబ్ సైటు ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు సమర్పించాలని, ఆన్లైన్ దరఖాస్తు చివరి తేదీ 16.12.2023 సాయంత్రం 5.00 గంటల వరకు ఉంటుందని, ప్రవేశ పరీక్ష ఆన్లైన్



ఫీజు చెల్లించుటకు చివరి తేదీ 16.12. 2023 రాత్రి 11.50 గంటల వరకు కలదని, ప్రవేశపరీక్ష 21.01.2024, ఆదివారం రోజున ఓఎంఆర్ పద్ధతి ద్వారా నిర్వహించబడుతుందని, మరిన్ని వివరాలకై www.nta.ac.in% ýñ<‘ %https://exams.nta.ac.in/AISSEE అనే వెబ్సైటును సందర్శించాలని తెలిపారు.

# అశ్విని మెటర్నటీ హాస్పిటల్ లోఉచిత వైద్య శిబిరం

## – ప్రారంభించిన ప్రముక డాక్టర్ రాధాకృష్ణ మూర్తి



భువనగిరి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 13(తీన్మార్ న్యూస్): భువనగిరి పట్టణంలో ప్రముఖ అశ్విని మెటర్నిటీ హాస్పిటల్ శ్రీకర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున ఉచిత వైద్య శిబిరం ను న ప్రముఖ డాక్టర్ రాధాకృష్ణ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ మాట్లాడుతూ మా ట్రస్టు ద్వారా అనేక సేవా, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈరోజు ఉ




దయం 10 గంటల నుండి నాలుగు గంటల వరకు ఉచితంగా 150 మంది పేషంట్లను చూడడం జరిగిందని తెలిపారు. రోగులకుసంబంధించిన టాబ్లెట్స్ మరియు ఉన్నత వైద్యం కోసం హైదరాబాద్కు రిఫర్ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగించుకోవాలని డాక్టర్ రాధాకృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో, డాక్టర్స్ మరియు కౌన్సిలర్ పంగ రెక్క స్వామి, మెడికల్ షాప్ రాజు, హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులపై అవగాహన

మోర్తాడ్ : మండల కేంద్రంలో నుంచి ఇలా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలలకు బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలలకు బాలల చట్టాలపై సిడిపిఓ సుధారాణి అవగాహన కల్పిస్తూ, బాల్యం వివాహాలు నిరోధక చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధవహిస్తూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పతి విద్యార్థి షీ టీం పై అవగాహన కలిగి ఉండాలని పోలీస్ శాఖ సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసి డిపిఓ జ్ఞానేశ్వరి, ఉషారాణి అంగన్వాడీ టీచర్లు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గూడు కట్టుకుంటున్న అక్రమాలు



తాండూరు:పోచంపల్లిలో సీలింగ్ భూమిలో చేపట్టిన నిర్మాణాలు బెల్లంపల్లి ఏరియాలోని మంచిర్యాల, కుమురం భీం జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మూతపడిన గోలేటి1, 1ఏ, 2 బొగ్గు బావులను కలుపుకొని గోలేటి ఉపరితల గని ఏర్పాటుకు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ముగిసింది. త్వరలోనే ఓబీ పనులు ప్రారంభం కానున్నాయి. ఈ తరుణంలో తాండూరు మండల పరిధిలో గతంలో మూసేసిన ఎంవీకే 1, 2, 3, 5, 6 బొగ్గు బావులన్నింటినీ కలిపి మహావీర్‌ఖని ఓపెన్‌కాస్టు చేసేందుకు సింగరేణి యాజమాన్యం సమాయత్తమవుతోంది. భవిష్యత్తులో రెండు ఉపరితల గనుల ద్వారా సుమారు 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇదే అదనుగా భావిస్తున్న కొంత మంది అక్రమార్కులు పరిహారం గూళ్లకు తెరతీశారు. గని ఏర్పాటయ్యే ప్రాంతాల్లో సీలింగ్, ఇతరత్రా భూములు కొనుగోలు చేసి విక్రయిస్తున్నారు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. కొత్త ఉపరితల గని ఏర్పాటు నేపథ్యంలో తాండూరు మండల పరిధిలో మూతపడిన గనులకు సమీపంలోని ఎంవీకే 5ఇంక్లైన్, కొత్తగూడెం, ఎంవీకే 3ఇంక్లైన్, పోచంపల్లి, నీలయపల్లి, ఒడ్డెర కాలనీ, మాదారం టౌన్‌షిప్, పెగడపల్లి గ్రామాలు ముంపునకు గురవనున్నాయి. ఈ గ్రామాలే కేంద్రంగా పరిహారపు గూళ్ల నిర్మాణాల దందా మొదలైంది. మహావీర్‌ఖని ఉపరితల గని ఏర్పాటు కానుండటంతో మాదారం, 3ఇంక్లైన్, నీలయ్యపల్లి, కొత్తపల్లి గ్రామ పంచాయతీల పరిధుల్లో సుమారు 100వరకు పరిహారపు గృహాలు వెలిశాయి. కొంత మంది ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు ఆ ప్రాంతాల్లోని సీలింగ్, ఇతర భూములను నిబంధనలకు విరుద్ధంగా కొనుగోలు చేసి ఆశావహులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. మరికొందరైతే పరిహారపు గూళ్ల నిర్మాణంతో పాటు ఇంటి అనుమతులు తామే చూసుకుంటామని చెప్పి ప్లాట్లు విక్రయించి ఇళ్లు నిర్మించారు. మాదారం గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 15లోని సీలింగ్ భూమిలో నిర్మించిన కొన్ని నివాసాలకు పాత పంచాయతీ పేరు మీద ఇంటి నెంబర్లు తీసుకున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అందులో ఇద్దరు ప్రజాప్రతినిధులు, మరో ఇద్దరు నాయకులు చక్రం తిప్పినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామ పంచాయతీ అధికారులు ఈ నిర్మాణాలకు అనుమతులు ఇచ్చినట్లయితే అనర్హులు కూడా పరిహారం పొందేందుకు మార్గం సుగమమం చేసినట్టవుతుంది. రెవెన్యూ, పంచాయతీ అధికారులు ప్రభుత్వ, అసైన్డ్, సీలింగ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, నిర్మాణాల తీరుపై వ్యవహరిస్తున్న తీరు పలు అనుమానాలకు తావిస్తోంది. కొన్ని గ్రామాల్లో నిర్మాణాలు చేపడితే వెంటనే హెచ్చరిక బోర్డులు పాతించి నిర్మాణాలు కూల్చేయిస్తున్నారు. కానీ మరి కొన్ని ప్రాంతాల్లో అందుకు విరుద్ధంగా ఉంది. ఉపరితల గని ఏర్పాటయ్యే గ్రామాల్లో ఇప్పటికే అనుమతి లేకుండా సుమారు 100 నిర్మాణాలు పూర్తయ్యాయి. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. అయినప్పటికీ పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు వాటివైపు కన్నెత్తి చూడటం లేదు.

# వరద తట్టుకునేలా వంతెనల నిర్మాణం..

కడెం, :ఎన్నోఏళ్ల కల ఫలించేలా నిర్మించిన, నిర్మిస్తున్న వంతెనలు గతేడాది జులైలో వచ్చిన భారీ వరదలకు కొట్టుకుపోవడంతో నిర్మాణంలో డొల్లతనం బయటపడగా వాటిని మార్పుచేసి(రీడిజైన్) నిర్మించేందుకు సర్వేలు చేపట్టారు. కడెం మండలం గంగాపూర్, రాణిగూడ, కొర్రతండా పంచాయతీలకు వెళ్లేందుకు ఉపకరించేలా కడెం నదిపై నిర్మిస్తున్న వంతెన ఒకస్లాబు కొట్టుకుపోయింది. పెంబి మండలంలోని ఆరు పంచాయతీలకు రవాణా వసతి మెరుగుపరిచే పస్పుల వంతెన సైతం వరదలకు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ఇక్కడా డిజైన్‌ను మార్చి వంతెన నిర్మించేందుకు నిధులు మంజూరు చేశారు. దశాబ్దాలుగా రహదారి వసతిలేక ఇబ్బందులు పడుతున్న గిరిజనం కోరికతీరేలా రెండేళ్లక్రితం కడెం మండలం గంగాపూర్ వంతెన నిర్మాణం ప్రారంభించారు. కడెం ఎగువన సోమవార్‌పేట సమీపంలో రూ.పది కోట్లతో దీన్ని చేపట్టారు. అయితే అక్కడ ఎక్కువనీరు నిల్వ ఉండడంతో నిర్మాణం ఆలస్యమైంది. కొన్నిపిల్లర్లు నిర్మించి రెండు స్లాబు బిల్లలు వేశారు. గత జులైలో వచ్చిన భారీ వరదల ధాటికి ఒకస్లాబు బిల్ల కొట్టుకుపోయింది. దీంతో ముమ్మందు ఎప్పటికైనా వరదలతో వంతెనకు ముప్పేనని గంగాపూర్ వాసులు ఈవంతెన ఎత్తుపెంచాలని, అక్కడకాకుండా కొంత కిందిభాగంలో నిర్మించాలని ఎమ్మెల్యే రేఖానాయక్ దృష్టికి, పంచాయతీరాజ్ అధికారుల దృష్టికి తీసికెళ్లారు. రాష్ట్ర మంత్రులనూ కలిసి విన్నవించారు. ఫలితంగా వంతెనను అక్కడకాకుండా దిగువన నిర్మించాలని, రూ.15కోట్లతో మరోచోట ఎత్తుగా వంతెనను పకడ్బందీగా నిర్మించాలని ఉన్నతాధికారులు సర్వే చేస్తున్నారు. ఇటీవలే ఈఎన్‌సీ(ఇంజినీర్ ఇన్‌చీఫ్) సైతం వచ్చి పరిశీలించారు. కిందిప్రాంతంలో అయితేనే వేగంగా పనులు పూర్తిచేయవచ్చని భావిస్తున్నారు. అయితే త్వరగా పనులు చేపడితేనే



గిరిజన గ్రామాలకు రహదారివసతి మెరుగుపడి బాహ్యప్రపంచంతో మంచి సంబంధాలేర్పడుతాయి. లేదంటే నాటుపడవలపై నదిదాటి ప్రమాదకరంగా ప్రయాణం చేయాల్సివస్తోందని గ్రామస్థులు వాపోతున్నారు. పెంబి మండలంలోని ఆరు గిరిజన పంచాయతీల ప్రజలకు వారధిగా ఉపయోగపడిన పస్పుల వంతెన రెండేళ్లు గడవకముందే వరదలకు కొట్టుకుపోవడంతో ప్రజలకు ఇబ్బందులు మళ్లీ మొదలయ్యాయి. కడెం నదిపై వచ్చేవరదను సరిగా అంచనావేయకుండా తక్కువ ఎత్తులో వంతెనను నిర్మించడంతో వచ్చిన భారీ వరదకు పైస్లాబు మొత్తం కొట్టుకుపోయి పిల్లర్లు మిగిలాయి. దీంతో అవతలివైపు ఉన్న గిరిజనగ్రామాల ప్రజలు ఇపుడు మళ్లీ వాగులోంచి కాలినడకన వెళ్లాల్సి వస్తోంది. ఈ వంతెననూ రీడిజైన్ చేసి నిర్మించేందుకు ప్రభుత్వం రూ.5.4 కోట్లు మంజూరు చేసింది. టెండరు సైతం పిలిచారు. కొట్టుకుపోగా మిగిలిన పిల్లర్లపై వేసే స్లాబుకు లాక్ సిస్టంలాంటి సాంకేతికను ఉపయోగించి దానిపైనే మళ్లీ స్లాబువేసి నిర్మిస్తారు.

# మహిళా ఓటర్లే అధికం..!

### - జిల్లా ముసాయిదా జాబితా విడుదల



జగిత్యాల(): జిల్లా ముసాయిదా ఓటరు జాబితాను అధికారులు ఇటీవలే విడుదల చేయగా గత ముసాయిదాతో పోలిస్తే కొత్త ఓటర్ల సంఖ్య 7,803కు పెరిగింది. గత నవంబరు నుంచి డిసెంబరు వరకు ప్రత్యేక ఓటరు నమోదును చేపట్టగా ప్రతి పోలింగ్‌బూత్ పరిధిలోనూ పెద్దఎత్తున ప్రచారం చేయటంతో కొత్త ఓటర్ల నమోదు గణనీయంగా పెరిగింది. చాలామంది బూత్‌స్థాయి అధికారులు, తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలతో పాటుగా ఆన్‌లైన్ మీసేవ కేంద్రాల ద్వారానూ ఓటర్లుగా చేరేందుకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు అధికారులు బూత్‌లవారీగా పాత జాబితా, కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి పేర్లను పరిశీలించారు. మరణించినవారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించి, కొత్తవారిని చేర్చి తుదిజాబితాను అధికారులు విడుదల చేశారు. రెండుచోట్ల ఓటుహక్కు కలిగినవారు, ఇతర ప్రాంతాల్లోకి వెళ్లినవారు, పేరుమార్పు, చిరునామా మార్పుల దరఖాస్తులను సైతం పరిశీలించి మార్పులు చేర్పులను నమోదు చేశారు. తాజా జాబితా ప్రకారం జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో మొత్తం 785 పోలింగ్ స్టేషన్ల పరిధిలో 6,48,050 సాధారణ, ఎన్‌ఆర్‌ఐ, ఇతర ఓటర్లు, 221 మంది సర్వీసు ఓటర్లున్నారు. మొత్తం మూడు నియోజకవర్గాల్లోనూ పురుష ఓటర్ల కన్నా మహిళా ఓటర్లు 18,881 అధికంగా ఉండగా విశేషంగా చెప్పవచ్చు. ఈ మూడు నియోజకవర్గాల్లోనూ పట్టణాలు, అన్ని గ్రామాల్లోనూ పెద్దఎత్తున పురుషులు సంవత్సరాల తరబడి విదేశాలు, ఇతర ప్రాంతాలకు ఉపాధి పనుల నిమిత్తం వెళ్తుండటంతో ఓటరు జాబితాల్లో వీరిపేర్లులేక పురుష ఓటర్ల సంఖ్య తగ్గుతోంది. జాబితాల్లో మహిళలసంఖ్య చాలాఎక్కువగా ఉండగా శాసనసభ, లోక్‌సభ, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక తదితర ప్రతి ఎన్నికల్లోనూ జిల్లాలో మహిళా ఓటింగ్‌శాతమే చాలా ఎక్కువగా నమోదవుతోంది. ఈ నేపథ్యంలో ఇతర ప్రాంతాల్లోని వారుకూడా ఆన్‌లైన్‌ద్వారా తమ ఓటుహక్కును వినియోగించుకునేలా కేంద్రం రిమోట్ ఓటింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుండటం జిల్లాలోని వేలాదిమంది వలస జీవుల్లో ఆనందాన్ని నింపుతోంది. ఆర్‌వీఎం వ్యవస్థను అందుబాటులోకి తెచ్చే క్రమంలో ముందుగానే జిల్లాలోని దాదాపుగా 45 వేలమంది అర్హులైన ఓటర్లందరి పేర్లను ఓటరు జాబితాలో చేర్చాల్సిఉంది. జాబితాలో ఓటర్లందరి పేర్ల నమోదు, ఆర్‌వీఎం వ్యవస్థ అమలుతో ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగి ఫలితాల్లో కచ్చితత్వం మెరుగుపడే అవకాశముంది.

# నీటిపై నిలిచి.. సూర్యునితో శక్తి



జైపూర్,:సింగరేణి థర్మల్ విద్యుత్తు కేంద్రం (ఎస్టీపీపీ) మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. ఇప్పటికే బొగ్గు ద్వారా 1,200 మెగావాట్ల థర్మల్ విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్న యాజమాన్యం సంప్రదాయేతర ఇంధన వనరులను అందిపుచ్చుకునేందుకు గత కొన్ని నెలలుగా ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది. అందులో భాగంగా మూడు దశల్లో 300 మెగావాట్ల సౌరవిద్యుదుత్పత్తి ప్లాంట్లను ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకోగా అందులో 219 మెగావాట్లను ప్రస్తుతం ఎస్టీపీపీతో పాటు సింగరేణికి సంబంధించిన మరికొన్ని చోట్ల విజయవంతంగా నిర్వహిస్తోంది. సోలార్ ప్లాంట్ల ఏర్పాటును మూడు దశలుగా విభజించుకున్న యాజమాన్యం మూడో దశలో 81 మెగావాట్లను ఏర్పాటు చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందులో భాగంగా కొన్ని ప్రయోగాలతోపాటు అదనపు భూసేకరణ లేకుండానే ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. దీంతో థర్మల్ విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తు ఉత్పత్తికి నీటిని నిల్వ చేసే 100 ఎకరాల్లోని మూడు టీఎంసీల రిజర్వాయర్‌ను ఎంచుకుంది. ఇందులో 15 మెగావాట్ల ఫ్లోంటింగ్ సోలార్ (నీటిపై తేలియాడే సౌరఫలకల)ను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయగా రూ.26కోట్ల అంచనా వ్యయంతో 18 ఎకరాల్లో మొదట 5 మెగావాట్ల పనులు ప్రారంభించింది. ప్రస్తుతం ఇవి తుది దశకు చేరుకున్నాయి.. సంప్రదాయ ఇంధన వనరుల్లోనూ సింగరేణి యాజమాన్యం నూతన సాంకేతిక పరిజ్ఞాన్ని అందిపుచ్చుకుంది. ఇందులో భాగంగా సౌర ఫలకాల్లో గ్లాస్ టూ గ్లాస్ పరిజ్ఞానంతో తయారైన వాటిని వాడుతోంది. ఒక్కో ఫలక ద్వారా 335 వాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేసే అవకాశముంది. దీంతో 5 మెగావాట్లలో 21 మీటర్ల పరిమాణంలో ఉండే 20 వేల ఫలకాలను సిద్ధం చేస్తున్నారు. వీటిని రిజర్వాయర్‌లో ఏర్పాటు చేసిన సిమెంట్ దిమ్మలకు అమరుస్తారు. దీంతో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రోజుకు 25వేల యూనిట్ల విద్యుత్తు చొప్పున సరాసరి ఏడాదికి 20 మిలియన్ యూనిట్లను ఉత్పత్తి చేయనుంది. మిగతా సౌరఫలకాలతో పోల్చితే వీటి జీవిత కాలం ఎక్కువగా ఉండటంతో 25 ఏళ్ల పాటు విద్యుత్తు ఉత్పత్తి చేసే అవకాశముందని ఎస్టీపీపీ అధికారులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి యాజమాన్యం ఏడాదికి రూ.450 కోట్ల వరకు విద్యుత్తు కోసం ఖర్చు చేస్తుండగా సోలార్ ప్లాంట్లద్వారా సరాసరిన రూ.200 కోట్ల వరకు ఆదా అయ్యే అవకాశముంది. మిగతా సోలార్‌లతో పోలిస్తే ఈ ఫ్లోటింగ్ సోలార్‌లో భూసేకరణకు లేకుండా రిజర్వాయర్‌లో నీటి ఆవిరిని తగ్గించుకోవడంతోపాటు విద్యుత్తు ఉత్పత్తిని సైతం 3 నుంచి 4శాతం అధికంగా సాధించే అవకాశముంది. ఇక్కడ ఉత్పత్తి అయిన విద్యుత్తును జైపూర్‌లో 33/11కేవీ విద్యుత్తు కేంద్రానికి అనుసంధానించి అవసరం ఉన్న చోట్ల వినియోగించుకుంటారు.

# ఉపాధి కరవు.. ప్రత్యామ్నాయం బరువు

### ఆదుకోవాలంటున్న బీడీ కార్మికులు



నిర్మల్: వ్యవసాయం తర్వాత అంతలా అవకాశాలు కల్పించిన బీడీ పరిశ్రమ సంక్షోభదిశగా పయనిస్తుండటంతో కార్మికులకు ఉపాధి కరవైంది. దీనిపై ఆధారపడి ఉమ్మడి జిల్లాలో లక్షల మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారు. దశాబ్దాలుగా ఉపాధి కల్పించిన ఈ పరిశ్రమ బలహీన పడుతుండటం కార్మికులకు శాపంగా మారుతోంది. దీంతో కొంతమంది కార్మికులు తప్పనిసరై ప్రత్యామ్నాయం వైపు దృష్టి సారిస్తున్నారు. అయిదారేళ్ల క్రితం వరకు నెలలో 26రోజులు బీడీలు చుట్టే పని ఉండేది. ప్రస్తుతం 10 నుంచి 12 రోజుల కంటే మించడం లేదు. పనిలేక గ్రామీణ ప్రాంతాల్లో కొంతమంది జాతీయ ఉపాధి హామీ పథకం కింద పనులకు వెళ్తుండగా.. మరికొందరు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తుండగా.. ఇంకొందరు స్వయం ఉపాధివైపు ఆసక్తి చూపిస్తున్నారు. పట్టణాల్లో బీడీ కార్మికుల పరిస్థితి దయనీయంగా ఉంది. చాలా మంది కిరాణకొట్టు, కూరగాయలు విక్రయించడంతోపాటు షాపింగ్‌మాల్స్‌లలో పనులు చేస్తూ జీవనం గడుపుతున్నారు. నాలుగేళ్ల క్రితం బీడీ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు స్వయం ఉపాధి పొందేందుకు ఉద్యానవనం (పండ్లు, పూలు, కూరగాయల సాగు), కోళ్ల పరిశ్రమ, గేదెలు, గొర్రెల పెంపకం, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ, చేతి వృత్తులు, అగర్‌బత్తుల తయారీ, పాపడ్, పచ్చళ్ల తయారీపై శిక్షణ ఇచ్చి ఆదుకుంటామన్న అధికారులు మాటలు గాలిలో కలిసిపోయాయి. కార్మికులు రోజంతా రెక్కలు..ముక్కలు చేసుకొని కూర్చుండి చేసే వెయ్యి బీడీలకు వారికిచ్చేది కేవలం రూ.221.21 మాత్రమే. కంపెనీలు 10 నుంచి 12 రోజులే పనిచేస్తున్నాయి. కార్మికులతో రోజు 500 బీడీలు మాత్రమే చేయిస్తున్నారు. ఈ లెక్కన వారికి నెల కూలీ రూ.2,212.10 నుంచి రూ.2,654.52 మాత్రమే వస్తోంది. దీనికితోడు ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. క్షయ, క్యాన్సర్, కళ్ల సంబంధిత జబ్బులతో బతుకులు పొగబారుతున్నాయి. ప్రస్తుతంఉపాధిహామీ కూలీ కింద వచ్చే డబ్బులతో పోలిస్తే ఇది చాలా తక్కువే.బీడీలు తాగడం వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధులు విపరీతంగా విస్తరిస్తున్నాయనే కారణంతో 2018 ఏప్రిల్ 1 నుంచి బీడీ కట్టలపై పుర్రె గుర్తులు ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సంక్షోభాన్ని సృష్టించగా.. జీఎస్టీ విధింపుతో పరిస్థితి మరింతగా విషమించింది. బీడీల రేట్లు అమాంతం పెరిగిపోయాయి. తాగేవారి సంఖ్య తగ్గింది.పీఎఫ్ కటాఫ్ తేది (2014)ఎత్తివేసి బీడీలు చుట్టే వారందరికీ జీవనభృతి అందజేస్తామని 2018 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ అమలు కాకపోవడంతో కార్మికులకు పీఎఫ్ ఉన్నా జీవనభృతి అందడం లేదు.

# ప్రజారోగ్యంతో చెలగాటం

### - నాసిరకమైన ఆహార పదార్థాల తయారీ
### - అపరిశుభ్ర పరిసరాల మధ్య అమ్మకాలు



గోదావరిఖని : ఉమ్మడి జిల్లాలో ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో శుభ్రత పాటించడం లేదు. నాసిరక, కాలం చెల్లిన వస్తువులతో ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నారు. పెద్దపెద్ద హోటళ్లలో వారం పాటు నిల్వ చేసిన మేక మాంసాన్ని వండిపెడుతున్నారు. ఇక రోడ్డుపక్కన తినుబండరాలు తయారు చేసే చిరు వ్యాపారులు ఆహార పదార్థాల తయారీకి వినియోగించే ప్రతీది నాసిరకమే. మార్కెట్‌లో కేవలం తినుబండరాలు, బేకరీ ఐటెమ్‌లు, హోటళ్ల కోసమే పూర్తిస్థాయిలో నాణ్యత లేని వస్తువులను తయారు చేసి విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు వస్తుండటంతో హోటల్ యజమానులు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, వీధి వ్యాపారులు వీటినే కొనుగోలు చేస్తూ ఆహార పదార్థాల తయారీకి వినియోగిస్తున్నారు. పెద్ద రెస్టారెంట్లుగా ప్రచారం చేసుకుంటున్న నిర్వాహకులు సైతం శుచి, శుభ్రత పాటించడం లేదు. ఉమ్మడి జిల్లాలో 3,500 వరకు రెస్టారెంట్లు, హోటళ్లు, ఫాస్టుఫుడ్, తినుబండరాలు తయారు చేసే వీధి వ్యాపారులున్నారు. ఆహార పదార్థాలు తయారు చేసే వంట గదులు, ప్రాంతాలు కంపుకొట్టే పరిస్థితి ఉంటుంది.

# 'ఫామ్‌ల్యాండ్' పేరిట రియల్‌దందా



మంచిర్యాల, : రియల్ ఎస్టేట్ రంగంలో 'ఫామ్‌ల్యాండ్' పేరిట సరికొత్త మోసానికి తెరలేచింది. రిసార్ట్స్ నిర్మిస్తామ ని చెబుతున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వందలాది ఎకరాల భూముల్లో అక్రమంగా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. కనీసం నాలా పర్మిషన్ లేకపోయినా వందల కొద్ది ప్లాట్లు అమ్మకానికి పెడుతూ కోట్లు కాజేస్తున్నా అడిగేవారు లేరు. జిల్లాలో కొంత కాలంగా యథేచ్ఛగా సాగు తున్న ఈ నయా దందా రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కాసులు కురిపి స్తుండగా, వారి మాటలు నమ్మి ప్రజలు నిలువు దోపిడీకి గురవుతున్నారు. మారుమూల మండలాల్లోని వివిధ గ్రామాల్లో పెద్ద మొత్తంలో తక్కువ ధరకు వ్యవసాయ భూములు కొనుగోలు చేస్తున్న వ్యాపారులు వాటిని గుట్టుచప్పుడు కాకుండా ప్లాట్ల వెంచర్లుగా మారుస్తూ విక్రయిస్తున్నారు. వ్యవసాయ భూములను కొనుగోలు చేస్తున్న వ్యాపారులు వాటిలో అక్రమంగా ప్లాట్ల వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారు. వెంచర్లు ఏర్పాటు చేయాలంటే గ్రామ పంచాయతీల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవలసి ఉంటుంది. ఈ క్రమంలో ఆయా పాలక మండళ్ల పేరిట మొత్తం స్థలంలో 10 శాతం భూమిని రిజిస్ట్రేషన్ చేయాలి. అనంతరం ప్రజలకు అవసరమైన కనీస సౌకర్యాలు తాగునీరు, డ్రైనేజీలు, రోడ్ల నిర్మాణం చేపట్టాలి. అప్పుడే వెంచర్లు ఏర్పాటు చేసి, ప్లాట్లు విక్రయిం చేందుకు అనుమతులు లభిస్తాయి. అయితే ఇవేమీ లేకుండానే 'ఫామ్ ల్యాండ్' పేరుతో నిబంధనలకు విరుద్ధంగా వెంచర్లు ఏర్పాటు చేస్తూ ప్లాట్ల విక్రయాలకు పూనుకుంటున్నారు. ఒకవేళ ఫామ్‌ల్యాండ్ పేరిట వ్యయసాయం చేయదలిస్తే అందులో మొక్కలు నాటడం, పంటలు పండించుకోవడం చేయవచ్చు. అయితే ప్లాట్లుగా మార్చి విక్రయాలు జరపడం చట్ట విరుద్ధం. అయితే అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచరు కారణంగా స్థలం రూపంలో గ్రామ పంచాయతీకి, వివిధ రకాల ఫీజుల రూపంలో ప్రభుత్వ ఖజానాకు భారీ గండిపడుతోంది. 'ఫామ్‌ల్యాండ్' పేరుతో వ్యాపారం కోట్లు కురిపిస్తోంది. జిల్లాలో ఈ వ్యాపారం జరుగుతున్న తీరు ఇలా ఉంది. వ్యాపారులు కొనుగోలు చేసిన భూముల్లో ముందుగా వెంచర్లు ఏర్పాటు చేస్తారు. అందులో నాలుగు గుంటలకు ఒక ప్లాటు చొప్పున ఏర్పాటు చేస్తూ కొనుగోలుదారులకు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు. ఒక్కో ప్లాటుకు కనీసం రూ.20 లక్షల చొప్పున ధరకడుతూ వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. ఎంపిక చేసిన 'ఫామ్‌ల్యాండ్' స్థలంలో ప్రజలకు ఆహ్లాదం కలిగించేందుకు రిసార్ట్ ఏర్పాటు చేస్తామని ప్రచారం నిర్వహిస్తారు. రిసార్ట్స్‌లో ఈత కొలనులు, బోటింగ్, ఆలయం, హోటళ్లు, పార్కులు, గోశాలలు, బీచ్ వాలీబాల్, షటిల్ కోర్టులు ఏర్పాటు చేస్తామంటూ నమ్మబలుకుతారు. కొనుగోలు చేసిన ప్లాటులో అవసరమైతే ఇల్లు (గెస్ట్‌హౌజ్ లాంటి నిర్మా ణం) తామే కట్టిస్తామని, అందుకు ప్రత్యేకంగా మరో రూ.30 లక్షల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. నివాస యోగ్యం కాకపోవడంతో ఆయా ప్లాట్లలో నిర్మించిన ఇళ్లను తామే కిరాయికు నడుపుకుంటామని, అందుకుగాను యజమానికి నెలకు అద్దె చెల్లిస్తామంటూ చెబుతారు. అలా ఒక్కో కస్టమర్ నుంచి కనీసం రూ.50 లక్షలకు తగ్గకుండా వసూలు చేస్తున్నారు. 'ఫామ్‌ల్యాండ్' విధానంలో నిబంధనల మేరకు కమర్షియల్ నిర్మాణాలు చేపట్టరాదు. కేవలం మొక్కలు మాత్రమే పెంచాల్సి ఉంటుంది. అయితే మందమర్రి మండలం గుడిపెల్లి శివారులో 'ఎస్టేట్స్ రిసార్ట్స్' పేరిట వెంచర్‌ను ఏర్పాటు చేశారు. నిర్మాణం చేస్తున్నట్లు ఫ్లెక్సీలు, కటౌట్‌లు ఏర్పాటు చేశారు. అందులో హోటల్ కోసం పక్కా నిర్మాణం చేపడుతున్నారు. స్విమ్మింగ్ పూల్ కోసం కందకాలు, రోడ్ల నిర్మాణం చేపడుతున్నారు. గ్రామ శివారులో ఏర్పాటు చేసిన ఈ వెంచర్‌కు వెళ్లేందుకు మధ్యలో రెండు వాగులు దాటాల్సి ఉంటుంది. ఈ వాగులపై ఎలాంటి అనుమతులు లేకుండా వంతెనల నిర్మాణం చేపట్టారు. అవి కూడా పైపులతో లోలెవల్ వంతెనలు నిర్మించారు. ఒక్కసారి వరద వస్తే పూర్తిగా కొట్టుకుపోయే స్థితిలో వంతెనలు నిర్మించారు

# బీఎస్పీ వస్తేనే మన బతుకులు మారుతాయి

### - బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్



ఇటిక్యాల : బహుజన సమాజ్ పార్టీ వస్తేనే మన బతుకులు మారుతాయని, ఇంకెంత కాలం కూలీలుగా, పేదలుగా బతుకుదామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాజ్యాధికార యాత్రలో భా గంగా జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలంలోని వావి లాల, సాతర్ల, ఉదండాపురం, పెద్దదిన్నె గ్రామాల్లోని చర్చిలకు వెళ్లి గ్రామస్థుల తో మాట్లాడారు. పేదలు ప్రభుత్వ కాంట్రాక్టర్లు కావాలంటే, మన పిల్లలు విదే శాల్లో చదవాలంటే బహుజన రాజ్యం రావాలని ఆయన పిలుపునిచ్చారు. బీజేపీ పాలిత ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అతీక్ అహ్మద్ హత్య అత్యంత దారుణమని, పోలీసుల సమక్షంలోనే హత్య జరగడం దురదృష్టకరమని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్. ప్రవీణ్‌కుమార్ అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, తెలంగాణ ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. బీ జేపీ తెలంగాణలో గెలిస్తే ఇలాంటి పరిస్థితులే వస్తాయని ఆయన హెచ్చరిం చారు. అదేవిధంగా విద్యుత్ ఉద్యోగుల విషయంలో కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉందని విమర్శించారు. ఉద్యోగులు తమకు 30శాతం పీ ఆర్‌సీ ఇవ్వాలని కోరగా కేవలం ఏడు శాతం మాత్రమే ఇచ్చారన్నారు. అంతేకాకుండా ఆర్టిజెన్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగుల వలే అన్ని సౌకర్యాలు అందించకుం డా, రెండవ శ్రేణి ఉద్యోగుల వలే చిన్నచూపు చూస్తున్నారని ఆరోపించారు. న్యా యమైన డిమాండ్లను నెరవేర్చే వరకు విద్యుత్ ఉద్యోగులు జంగ్‌సైరన్‌ను మో గించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కేశవరావు, మండల అధ్యక్షుడు తిరుపాల్, మణికుమార్, రాంబాబు ఉన్నారు. తెలంగాణలో దోపిడి ప్రభుత్వం రాజ్యమేలుతోందని బహుజన సమాజ్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శించారు.వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సంక్షేమ పాలన సాగుతోందని చెప్పిన ముఖ్యమంత్రి ఎక్కడ సంక్షేమం జరుగుతుందో చూపిం చాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు ఎక్కడ అమలు చేశారని ప్రశ్నిం చారు. రైతులకు రుణమాఫీ, డబుల్ బెడ్‌రూం ఇళ్లు, పేదలకు మూడెకరాల భూమి, కార్పొరేట్ విద్య, వైద్యం ఎక్కడ అమలు చేశారని ప్రశ్నించారు. గ్రామాల్లో బెల్టుషాపుల ద్వారా యువకులను తాగుబోతులను తయారు చేశారని విమర్శించారు. కవితకు రూ. 20లక్షల వాచ్ ఎక్కడి నుంచి వచ్చిం దని ప్రశ్నించారు. కల్వకుంట్ల కుటుంబం మొత్తం కమిషన్లు, భూ కబ్జాలు చేసి రియల్ ఏస్టేట్‌లకు కొమ్ము కాస్తోందని ఆరోపించారు. అవినీతికి పాల్పడే బీఆర్‌ఎస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు చెన్నరాములు, గడ్డం బాలస్వామి, గణ పురం కృష్ణ, గుడిసె రాంబాబు, ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వాతావరణంలో మార్పులతో రైతుల్లో గుబులు



చౌటుప్పల్ : వాతావరణంలో మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో వరికోతలు ప్రారంభంకాగా, దిగుబడులు వస్తున్నాయి. అయితే అధికారులు నేటికీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. దీంతో కోత కోసిన రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించి ఆరబోస్తున్నారు. కాగా, ఉదయం ఎండ ఉండగా, సాయంత్రానికి వాతావరణంలో మార్పు చోటుచేసుకొని ఒక్కసారిగా చల్లబడింది. దీనికి తోడు ఉరుములు, మెరుపులు రావడంతో రైతుల గుండెల్లో పిడుగు పడినట్టయింది. మండలంలో ధాన్యం కొనుగోలు కోసం పీఏసీఎస్ ఆధ్వర్యంలో 15 కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో నాలుగు కేంద్రాలను ప్రారంభించాల్సి ఉంది. పంటను కోసిన రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చి ఆరబోస్తున్నారు. అయితే అధికారులు ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించకపోవడంతో రైతులు కొనుగోలు కేంద్రాల్లో పడిగాపులు కాస్తున్నారు. పీఏసీఎస్ నిర్వహణలోని చౌటుప్పల్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్‌కు సుమారు 76 మంది రైతులు 20వేల బస్తాల ధాన్యాన్ని, ఇతర కేంద్రాల్లో సైతం 10 నుంచి 20మంది రైతులు ధాన్యాన్ని ఆరబోశారు. వారం రోజుల్లో వరి కోతలు ముమ్మరం కానుండడంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం పోటెత్తే అవకాశం ఉంది. కాగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు నిప్పుల కొలిమిని తలపించే ఎండలు మాయమై, సాయంత్రం కాగానే వాతావరణం ఒక్కసారిగా మారుతోంది. ఉరుములు, మెరుపులు వస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉండగా, నాణ్యమైన ఉచిత విద్యుత్, సమృద్ధిగా సాగునీరు ఉండడంతో యాసంగిలో మండలంలో 16,064 ఎకరాల్లో వరి సాగైందని, దీంతో, గతం కంటే ఈసారి ధాన్యం దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉందని మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు తెలిపారు.

# ఆత్మహత్యలకు అడ్డాగా సాగర్ కొత్త వంతెన



నాగార్జునసాగర్, : నాగార్జునసాగర్ కొత్త వంతెన ఆత్మహత్యలకు అడ్డాగా మారింది. 1967లో డ్యాం నిర్మాణ సమయంలో పాత వంతెన ఆకస్మికంగా వచ్చిన వరదలకు కూలిపోయింది. నాటి నుంచి 2005 వరకు వాహనాలను తెలంగాణ నుంచి ఏపీకి సాగర్ ప్రధాన డ్యాం పైనుంచే అనుమతిం చేవారు. దీంతో డ్యాం భద్రతకు ముప్పు వాటిల్లుతుందని నాటి సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం ప్రాజెక్టుకు దిగువ భాగంలోనే రూ.24 కోట్ల వ్యయంతో నూతన వంతెనను నిర్మించారు. ఈ వంతెనను 4 జూలై 2005లో నాటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.దీంతో ఏపీ-తెలంగాణ రాష్ట్రాల మధ్యన దూరం 9కిలోమీటర్లు తగ్గింది. కొత్తవంతెన ప్రారంభమైన నాటి నుంచి ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో వివిధ కారణాలతో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. కొత్త వంతెన ఆత్మహత్యలకు అడ్డగా మారిందని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఈ వంతెన ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల సరిహద్దులో ఉండటంతో అటు ఏపీ పోలీసులు కానీ ఇటు తెలంగాణ పోలీసులు కానీ పట్టించుకోవం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు కొత్త వంతెనపై సా యంత్రం 6దాటితే చిమ్మచీకట్లు అలుముకుంటున్నాయి. వంతెన నిర్మిచిన నాటి నుంచి నేటి వరకు కనీసం లైట్లుకూడా ఏర్పాటు చేయలేదు. దీంతో ఆత్మ హత్యలు చేసుకునే వారికి సూసైడ్ స్పాట్‌గా కొత్త వంతెన మారింది. 2021 జూలై నెలలో జెన్‌కో ఉద్యోగి దంపతులు ఆర్థిక కారణాలతో వంతెన పై నుంచి ఆత్మహత్య చేసుకున్నారు.

# శాసనసభాపక్షం నేత ఎవరు?



హైదరాబాద్ : రాష్ట్ర బిజెపిలో శాసనసభ పక్ష నేత ఎంపిక పార్టీ సీనియర్లకు తలనొప్పిగా మారింది. గత వారం రోజులుగా కుస్తీ పడుతున్న కొలిక్కి రావడంలేదు. ఈపదవికి ఇద్దరు ఎమ్మెల్యేలు పోటీ పడుతుండటంతో ఎవరికి అప్పగించాల్లో అర్థంకాక హైకమాండ్ తర్జనభర్జనలు పడుతుంది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వరం తనకు అవకాశం కల్పించాలని పార్టీ పెద్దలను కోరుతున్నారు. ఈసారి ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేగా విజయం సాధించగా అందులో ఆరుగురు మొదటిసారి ఎన్నికయ్యారు. రాజాసింగ్ గోషామహల్ నుంచి మూడుసార్లు, మహేశ్వర్‌రెడ్డి రెండోసారి గెలుపొందారు. ఇద్దరు బిజెపి ఎల్పీనేతపై పట్టువీడటం లేదు. ఈనెల 9వ తేదీన అసెంబ్లీ ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం రోజు పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తే మరోసారి శాసనసభ పక్షనేతగా తనకే బాధ్యతలు అప్పగించాలని రాజాసింగ్ పార్టీ సీనియర్లను కోరడంతో వారు ఈసారి కొత్త వారికి అవకాశం ఇవ్వాలని ఆలోచనలో ఉన్నట్లు చెప్పడంతో ఆయన ఆలకబూని వెంటనే పార్టీ ఆఫీసు నుంచి వెళ్లిపోయారు. అదే రోజు గవర్నర్ వద్దకు వెళ్లి ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఎంపికను రద్దు చేయాలని ఫిర్యాదు చేసేందుకు ఆపార్టీ ఎమ్మెల్యేలంతా వెళ్లినా రాజాసింగ్ వారి వెంట వెళ్లలేదు. తనకు ఎల్పీనేత పదవి అప్పగిస్తామని ప్రకటన చేసేవరకు పార్టీవైపు కన్నెత్తిచూడనని పార్టీ నేతలతో చెప్పారు. అయినా హైకమాండ్ ఆయన పేరు ఖరారు చేసేందుకు వెనకడుగు వేస్తుంది. రాజాసింగ్ అసెంబ్లీ పక్షనేతగా ఉంటే ప్రజా సమస్యలు వివరించలేడని, తెలుగు భాషలో పూర్తిగా మాట్లాడలేడని, హిందీ మాట్లాడితే అధికారులకు అర్థం కాక చాలా సార్లు ఇబ్బందులు పడ్డాల్సిన పరిస్థితి వచ్చిందని పార్టీ సీనియర్లు పేర్కొన్నారు. అదే విధంగా త్వరలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో హైదరాబాద్, జహీరాబాద్ స్థానాల్లో నిలబెడితే విజయం సాధించే అవకాశముందని కూడా పరిలిస్తున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి. అవసరమైతే రాష్ట్ర వ్యాప్తంగా ప్రచారం చేసి 6 నుంచి 8 పార్లమెంటు స్థానాల్లో అభ్యర్థుల గెలుపుకోసం ఆయన సేవలు వినియోగించుకోవాలనే ఆలోచన కూడా ఉన్నట్లు చెబుతున్నారు. అదే విధంగా నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి గతంలో పిఆర్పీ నుంచి అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రస్తావించిన సందర్భాలున్నాయని, బాషమీద మంచి పట్టు ఉండటంతో పాటు సమస్యలు సభల్లో వినిపిస్తారని, కాంగ్రెస్, బిఆర్ఎస్ సభ్యులతో స్నేహపూర్వకంగా వ్యవరిస్తారని భావిస్తూ ఆయనను పార్టీ పక్షనేతగా ఎంపిక చేస్తే అన్ని విధాలుగా బాగుంటుందని పార్టీ సీనియర్లు ఒక అంచనాకు వచ్చినట్లు తెలిసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల్లో నాలుగు సీట్లు గెలుపొందామని ఈ విజయంలో ఆయన కృషి ఎంతో ఉందని, మరోసారి ఆదిలాబాద్ పార్లమెంటు గెలిస్తే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. శాసనసభ పక్షనేతతో రాష్ట్రంలో పార్టీ బలోపేతమైతుందని ,అందుకోసం అన్నివిధాలుగా సమర్థులైన వారినే ఎంపిక చేస్తామని ఆపార్టీ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. హస్తిన పెద్దలు కూడా పక్షనేత ఎంపికను రెండు మూడు రోజుల్లో తేల్చుతామని రాష్ట్ర నేతలకు చెప్పినట్లు సమాచారం. రాజాసింగ్ అనుచరులు మాత్రం పార్టీ అధ్యక్ష పదవి, శాసనసభ పక్షనేత పదవులు ఒకే సామాజిక వర్గానికి ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సీనియరైన రాజాసింగ్‌కే కట్టబెట్టాలని కోరుతున్నారు.

# దుకాణం దూరం.. రేషన్ భారం



ఆసిఫాబాద్ :వీరు రేషన్ బియ్యం కోసం 3 నుంచి 4 కిలో మీటర్ల దూరంలోని గంభీరావుపేట గ్రామంలోని దుకాణానికి వెళుతున్నారు. ఏదులపాడులో కొత్తగా రేషన్ దుకాణం మంజూరైనా ఏర్పాటు చేయలేదు. లబ్ధిదారులు వ్యయప్రయాసలకు గురవుతున్నట్లు వాపోతున్నారు. పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన పంచాయతీల్లో కొత్త రేషన్ దుకాణాల ఏర్పాటులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. కొత్త దుకాణాలు మంజూరైనా ఏర్పాటు చేయకపోవడంతో కొన్ని గ్రామాల్లోని రేషన్ లబ్ధిదారులు కి.మీ. దూరం వెళ్లి వ్యయప్రయాసలకు గురవుతున్నారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. సరైన రోడ్డు సౌకర్యాలు లేక వర్షాకాలంలో వీరి బాధలు వర్ణణాతీతంగా ఉంటున్నాయి. జిల్లాలో 335 పంచాయతీలకు గాను 301 చోట్ల రేషన్ దుకాణాలు ఉన్నాయి. వాటిలో కొత్తగా మంజూరు చేసిన 35 రేషన్ దుకాణాల్లో ఇప్పటి వరకు 22 ప్రారంభించారు. ఇంకా 13 దుకాణాలు ప్రారంభం కావాల్సి ఉంది. ఇక్కడ సంబంధిత మండలాల తహసీల్దార్లు డీలర్లను నియమించకపోవడం లబ్ధిదారులకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. ఇవే కాకుండా కొత్తగా పంచాయతీలుగా ఏర్పడ్డ కొన్ని గ్రామాల ప్రజలు సైతం రేషన్ దుకాణాల ఏర్పాటు కోసం ప్రజా ప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. వాస్తవానికి రేషన్ డీలర్ల భర్తీ పరీక్ష నిర్వహించి ఎంపిక చేయాలి. కానీ జిల్లాలో ఈ విధానం సక్రమంగా అమలు కావడం లేదు. 2021 ఆగస్టు 17న ఆసిఫాబాద్ డివిజన్‌లోని 18 రేషన్ డీలర్ల ఖాళీల కోసం పరీక్ష నిర్వహించారు. వాటిలో 12 మందిని భర్తీ చేయగా ఆరు దుకాణాలను తాత్కాలిక డీలర్లు నడుపుతున్నారు. కాగజ్‌నగర్ డివిజన్‌లోని 29 ఖాళీలకు పరీక్ష నిర్వహించలేదు. అప్పుడు జిల్లాలో రేషన్ దుకాణాల సంఖ్య 279. ప్రస్తుతం వాటి సంఖ్య 301కి చేరింది. వీటిలో సుమారు 75 దుకాణాలకు సంబంధించి ఇన్‌ఛార్జిలు, కొన్నిచోట్ల ఒకేడీలర్ రెండుదుకాణాలు నిర్వహిస్తున్నారు. దీంతో నిర్వహణ గాడితప్పుతోంది. చాలా చోట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు తమకు నచ్చిన వారికే తాత్కాలిక విధానంలో అప్పగిస్తుండటంతో చాలాచోట్ల రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. ఆసిఫాబాద్ మండలం మానిక్‌గూడ, ఈదులవాడ, ఇప్పల్‌నవెగాం, మాలన్‌గొంది, కౌటగూడ, అప్పపెల్లిలో వాంకిడి మండలం రాంనగర్, చౌపన్‌గూడ, ఘూట్‌జన్‌గాం, ఇంధాని, బెజ్జూర్ మండలం గోల్కొండ, బొగుడగూడ, ఊట్‌సారంగపల్లి, తిర్యాణి మండలంఏదులపాడ్, జైనూర్ మండలం చింతకర్రలో కొత్త రేషన్ దుకాణాలు మంజూరైనా డీలర్ల నియామకం కాలేదు. ఈ గ్రామాల లబ్ధిదారులు సమీపంలోని సుమారు 3 నుంచి 5 కి.మీ. దూరంలోని గ్రామాలకు వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకోవాల్సి వస్తుందని వాపోతున్నారు.

# మున్సిపల్ చిట్టా.. వివాదాల పుట్ట



నిర్మల్: 2021 డిసెంబరులో మున్సిపల్‌లో పీహెచ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. చాలామందికి కాల్‌లెటర్లు పంపించారు. నామమాత్రంగా ముఖాముఖి, ధ్రువపత్రాల పరిశీలన చేపట్టిన అధికారులు తాము ముందుగానే ఎంపికచేసిన 44 మందికి ఉద్యోగాలు కట్టబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో బల్దియాకు చెందిన కీలకనేత కుటుంబసభ్యులు సహా అధికార పార్టీ నేతల బంధువులకు ప్రాధాన్యం కల్పించడం గమనార్హం. పలు పార్టీలు, ఇతర ఉద్యోగార్థుల ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. విషయం తీవ్రమవడంతో విచారణ జరిపిస్తానని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ అలీ ఫారుఖీ హామీ ఇచ్చారు. వరుస ఆందోళనలు, వివాదాల నడుమ ఉద్యోగ నియామక ప్రక్రియను గత సంవత్సరం జులై 15నే రద్దు చేసినట్లు పాలనాధికారి ప్రకటించి, మున్సిపల్ కార్యాలయంలో నవంబరులో ఉత్తర్వులను ప్రదర్శించారు. పాత తేదీతో నోటీసులు ఏర్పాటుచేయడంపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. గత నవంబరులో ఆదిలాబాద్‌లో జరిగిన డిపార్ట్‌మెంటల్ పరీక్షకు నిర్మల్ మున్సిపల్‌లో పనిచేస్తున్న 14 మంది హాజరైనట్లు తెలుస్తోంది. వీటి ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. ఇందులో 13 మంది ఫెయిలవ్వగా, ఒకరు పాసైనట్లుగా సమాచారం. ఆయాశాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. నిర్మల్ బల్దియా పరిధిలో పరీక్షకు హాజరైనవారిలో పొరుగుసేవల సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా గతంలో జరిగిన పీహెచ్ ఉద్యోగాల భర్తీలో స్థానం దక్కించుకున్నవారని, ఆ ఉద్యోగ నియామక ప్రక్రియనే రద్దుచేశాక వీరు పరీక్షకు ఎలా హాజరయ్యారనేది సందేహాస్పదం. ఉద్యోగుల ఐడీ లేకుండా పరీక్ష రాసే అవకాశం లేదు. అయినా.. వీరు పరీక్ష రాయగలిగారంటే ఉద్యోగులకు ఐడీలు ఇచ్చారా, ఇస్తే ఎలా ఇచ్చారు? నియామక ప్రక్రియను రద్దుచేసిన అధికారులు ఇప్పుడు పరీక్ష పాసైన వారిని ఏం చేస్తారు లాంటి ప్రశ్నలు స్థానికులను అయోమయానికి గురిచేస్తున్నాయి. వివాదం సద్దుమణిగితే తిరిగి నియామకం చేపట్టాలని భావించారో ఏమో.. మొత్తానికి ఆందోళనల సమయంలో ఉద్యోగాల భర్తీ ఇంకా పూర్తి కాలేదని, ఎవరూ ఆదుర్దా చెందవద్దంటూ బల్దియా నాయకులు, అధికారులు అందరినీ మభ్యపెట్టేందుకు ప్రయత్నించారు. ఖజానాశాఖ నుంచి అప్పటికే ఐడీలు కేటాయించిన విషయమూ నిర్ధరణ చేయలేదు. కానీ.. ఇప్పుడు నియామక ప్రక్రియ రద్దు కన్నా ముందే ఐడీలు కేటాయించామని పేర్కొంటుండటం గమనార్హం. నియామక ప్రక్రియ రద్దు చేస్తున్నట్లు పాలనాధికారి ప్రకటించిన నోటిఫికేషన్ కన్నా ముందే ఐడీలు కేటాయించడంతో వారంతా డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌కు దరఖాస్తు చేసి పరీక్షకు హాజరయ్యారు. ఈ ఐడీలను రద్దుచేయాలని ఇప్పటికే ఖజానాశాఖ అధికారులకు సూచించాం. ఉన్నతాధికారులకు సైతం ఇదే విషయమై సమాచారం అందించాం. అప్పటి నియామకంలో ఉద్యోగాలు పొందినవారికి కేటాయించిన ఐడీలన్నీ రద్దవుతాయి. దీనివల్ల పరీక్ష రాసినవారికి, పాసైనవారికి ఎలాంటి ప్రయోజనం కలగదు.

# సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే ప్రణాళికలు



హైదరాబాద్ : ప్రభుత్వ ఆలోచనా సరళికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రా న్ని అద్భుత సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దే ప్రణాళికలు మీ శాఖ నుండే పుట్టుకు రావాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రణాళికా శాఖ ఉన్నతాధికారులకు ఉద్బోధించారు. మంగళవారం సచివాలయంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి ప్రణాళిక శాఖ ని ర్వహిస్తున్న కార్యక్రమాల గురించి ఆ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. ప్రణాళిక శాఖ అధికారులు నిర్వహిస్తున్న విధులు, తయారు చేసే ప్రణాళికలు, సేకరించే గణాంకాల వివరాలను ఆర్థిక శాక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి భట్టి విక్రమార్కకు వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో ప్రణాళిక శాఖ కీలకమన్నారు. ప్రణాళిక శాఖ రూపొందించే ప్రణాళికలు అభివృద్ధికి దిక్సూచి అవుతాయన్నారు. గణాంకాలను ధాంభికాలకు పోకుండా వాస్తవాలకు దగ్గరగా రూపొందించాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు ద్వారా సమాజంలో వస్తున్న మార్పులను శాస్త్రీయంగా అంచానా వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరును అమలు చేసే సంక్షేమ పథకాల సరళిని లెక్కలు కట్టే ప్రణాళిక శాఖ నివేదికలు తయారీలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు నిర్దేశం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రజల జీవన స్థితిగతుల్లో వస్తున్న మార్పులు, జీవన ప్రమాణాల పెరుగుదలకు సూచికలు నమోదు చేయడంలో ప్రణాళిక శాఖ కీలక పాత్ర వహిస్తుందన్నారు. ఈ శాఖలో పనిచేసే అధికారులు అంకితభావంతో పనిచేసినపుడే ప్రభుత్వ లక్షాలు నేరవేరుతాయన్నారు. జంటనగరాల్లో 2014 కు ముందున్న చెరువులు, నీటి కుంటలు ఎన్ని ? ఇప్పుడు ఎన్ని ఉన్నాయి. ఎన్ని చెరువులు అన్యాక్రాంతమయ్యాయి ? ప్రస్తుత చెరువుల పరిస్థితి ఏంటి? అన్న దానిపై ఐదు రోజుల్లో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డైరెక్టర్ జి. దయానందం, ఇతర అధికారులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం భట్టిని కలిసిన విద్యుత్ ఎంప్లాయిస్ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను రాష్ట్ర ఎలక్ట్రిసిటి యూనియన్ 327 ఐఎ న్‌యుసి నాయకులు ఇ .శ్రీధర్, ఎస్ ప్రభాకర్‌లు మంగళవారం మర్యా దపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రినికి కలిసిన వారిలో టిఎస్ఎస్ పిడిసీఎల్ నుంచి భూపాల్‌రెడ్డి, మెట్రో సిటీ 327 ఛైర్మన్ గోపాల కృష్ణ, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వి.సీతారాం గోపాల్ తదితరులు ఉన్నారు.

# త్వరలో బెల్ట్ షాపులు క్లోజ్

## రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా మూసివేత
## కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ
## నేపథ్యంలో మూసివేయాలని ప్రభుత్వం ఆదేశాలు
## బెల్ట్ షాపులను నడిపిస్తే కేసులు నమోదు చేయాలని ఎక్సైజ్ శాఖ నిర్ణయం



హైదరాబాద్: బెల్ట్ షాపులపై ఎక్సైజ్ శాఖ నజర్ పెట్టింది. ఈ క్రమంలోనే బెల్ట్ షాపులను మొత్తంగా బంద్ చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాల నేపథ్యంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఆ దిశగా వ్యూహాలను రచిస్తున్నారు. రాష్ట్రంలో బెల్ట్ షాపులను బంద్ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచింది. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టినట్లుగానే రాష్ట్రంలో బెల్ట్ షాపులను బంద్ చేయించేందుకు ఎక్సైజ్ శాఖ కసరత్తు ప్రారంభించింది. రాష్ట్రంలో మొత్తం 2,620 వైన్స్‌లతో పాటు 1,800 బార్ అండ్ రెస్టారెంట్లు ఉన్నాయి. ఈ వైన్ షాపులకు అనుబంధంగా గ్రామాల్లో లక్షకు పైగా బెల్ట్ షాపులు ఉన్నాయి. తెలంగాణలో మొత్తం12 వేల 769 గ్రామ పంచాయతీలు ఉండగా ఒక్కో గ్రామంలో 6 నుంచి 10 కి పైగా బెల్ట్ షాపులుండగా, రాష్ట్రంలో లక్షా 10 వేలకు పైగా బెల్ట్ షాపులు ఉన్నట్టు ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే బెల్ట్ షాపులను బంద్ చేయకుంటే వారిపై కేసులు పెట్టేలా ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తోంది. ఎక్సైజ్ శాఖకు సంవత్సరానికి సుమారుగా రూ.40 వేల కోట్ల ఆదాయం ఈ శాఖ ద్వారా వస్తుంది. అయితే ఈ బెల్టుషాపుల ద్వారా సుమారు రూ.10 వేల కోట్ల ఆదాయం వస్తున్నట్టుగా ఎక్సైజ్ అధికారులు పేర్కొంటున్నారు.

**బెల్టు షాపులంటే**

బెల్టు షాపులంటే ప్రత్యేకంగా షాపులుండవు. కిరాణా షాపులు, కల్లు దుకాణాలు, కొన్ని గ్రామాల్లో స్వీట్ షాపులు. ఇవే బెల్టు షాపులకు అడ్డా. వీటి ద్వారానే గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరుగుతుంటాయి. వైన్ షాపుల కంటే బెల్టు షాపుల్లో అధికంగా వసూలు చేస్తారు. అయితే మండల కేంద్రానికి వెళ్లి మద్యాన్ని తెచ్చుకోలేని మద్యంప్రియులు గ్రామాల్లోని బెల్టు షాపుల్లోనే అధిక ధరలకు కొనుగోలు చేస్తున్నారు. బెల్టు షాపుల ద్వారా గ్రామాల్లో కుటుంబాలు ఛిద్రం అవుతున్నాయని భావించిన కాంగ్రెస్ వాటిని పూర్తిగా ఎత్తివేస్తామని ఎన్నికలకు ముందు హామీనిచ్చింది.

**అటకెక్కిన తీర్మానాలు..**


గ్రామాల్లో బెల్టు షాపుల వల్ల కుటుంబాలు నాశనం అవుతున్నాయని పల్లెల్లో మహిళలు, యూత్ వింగ్స్, ప్రజలు గతంలో కాంగ్రెస్ నాయకులకు ఫిర్యాదు చేశారు. పలు గ్రామాల్లో మద్యాన్ని నిషేధిసున్నట్లు తీర్మానాలు కూడా చేశారు. సర్పంచ్‌తో పాటు గ్రామాల్లోని పెద్దల సహకారంతో బాండ్ పేపర్ ద్వారా సంతకాలు సేకరించి దండోరా కూడా వేయించారు. కొన్ని రోజులే ఈ తీర్మానాలు అమలయ్యాయి. ఆ తర్వాత యధావిధిగా బెల్టు షాపులు నడుస్తున్నాయి. ఎక్సైజ్ శాఖ అధికారులే దీనికి అనధికారికంగా సిగ్నల్ ఇవ్వడం, మాములుగా దాడులు చేయడంతో మళ్లీ బెల్టుషాపులను యథేచ్ఛగా నడుపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

# ఎమ్మెల్యేను సన్మానించిన మునిపల్లి గ్రామ ప్రజలు

జక్రాన్ పల్లి: నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మునిపల్లి గ్రామ ప్రజలు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలోని మునిపల్లి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే భూపతిరెడ్డిని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయిరెడ్డి, గ్రామ సర్పంచ్ చిన్న సాయిరెడ్డి, మాజీ ఎంపీపీ అనంత్ రెడ్డి, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.



# స్థలాల క్రమబద్ధీకరణకు మరో అవకాశం



గద్వాల :ప్రభుత్వ స్థలాలు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న వారికి జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం మరోసారి అవ కాశం కల్పించింది. ఈ మేరకుసీఎం కేసీఆర్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరడంతోపాటు అర్హులైన పేదలు ఆయా స్థలాలు క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశం దక్కుతుంది. క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం జరగకపోవడంతో తక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయనే వాదనలున్నాయి. మరోవైపు తాము ఆక్రమించుకున్న స్థలం బహిర్గతం అవుతుందనే ఉద్దేశంతో దరఖాస్తులు చేసుకోవడానికి ఇష్టపడనివారు కొందరైతే, ఆక్రమించుకున్న భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందనే భయంతో మరి కొంత మంది దరఖాస్తులు చేసుకోలేదని అప్పట్లోనే రెవెన్యూవర్గాలు అభిప్రాయపడ్డాయి. గతంలో ఇలా.. : జీవో నెం.58, 59 కింద క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకునేందుకు 2022 మార్చి 31 వరకు అవకాశం కల్పించారు. ఉమ్మడి జిల్లాలో జీవో నెం. 58 కింద 2,820 దరఖాస్తులు వచ్చాయి. జీవో నెం.59 కింద మహబూబ్‌నగర్‌లో 90, గద్వాలలో 104 దరఖాస్తులు వచ్చాయి. మిగిలిన జిల్లాలో దరఖాస్తులపై స్పష్టత రావడం లేదు. దరఖాస్తుదారు వివరాలతో గత జులైలో ప్రత్యేక బృందాలు క్షేత్రస్థాయిలో విచారణ చేసి ప్రభుత్వానికి నివేదిక అందిం చాయి. ఇందులో జీవో నెం.58 కింద మాత్రమే అధికారులు అర్హులను గుర్తించారు. జీవో నెం.59 కింద 90 శాతం దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. గద్వాల జిల్లాలో ఈ జీవో కింద వచ్చిన 103 దరఖాస్తుల్లో ఒక్కదాన్ని కూడా అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. గత జులైలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించారు. ఎమ్మెల్యేలతో పట్టాలు పంపిణీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ప్రభుత్వం మరోసారి దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. 2015లో జారీ చేసిన జీవో నెం. 58, 59 సక్రమంగా అమలు కాలేదని విమర్శల నేపథ్యంలో ప్రభత్వం తాజాగా 2022 ఫిబ్రవరిలో జీవో నెం. 58, 59లకు అనుబంధంగా జీవో నెం. 14ను జారీ చేసింది. దీని ప్రకారం 2014 జూన్ 2వ తేదీ కంటే ముందు ప్రభుత్వ స్థలాల్లో నివాసాలు ఉన్నట్లు ఆధారాలు సమర్పించిన వారి స్థలాలను క్రమబద్ధీకరణ చేస్తారు. 125 చదరపు గజాల స్థలం వరకు ఎలాంటి రుం వసూలు చేయకుండా ప్రభుత్వమే ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుంది. 125 చదరపు గజాల కంటే ఎక్కువగా ఉంటే స్థానికంగా భూముల రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం ధరలు చెల్లిస్తే క్రమబద్ధీరకరణ పూర్తి చేసి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తారు. రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం మేరకు క్రమబద్ధీరకరణకు మరో అవకాశం కల్పించారు. క్రమబద్ధీకరణకు గడు వు, మార్గదర్శకాలు విడుదలయ్యేంత వరకు స్పష్టత రాదు. అన్ని జిల్లాలో దరఖాస్తులు పెరిగే అవకాశాలు ఉంటాయి.

# ఇరువర్గాల పోరు.. మురుగుతో బేజారు

అనంతపురం:అనంతపురం గ్రామీణం ఉప్పరపల్లి గ్రామంలో ఇరువర్గాల పోరులో మురుగుకాలువ సమస్య తీవ్రంగా మారింది. గ్రామంలోని బీసీ కాలనీలో సుమారు 500 కుటుంబాలు నివాసముంటున్నాయి. ఈ కాలనీలోని ఇళ్లనుంచి వచ్చే మురుగు పసలూరు గ్రామానికి వెళ్లే దారిలోని మట్టికాలువ ద్వారా కొందరు వైకాపాకు చెందిన వారి పొలాల నుంచి వెళ్లేది. ప్రస్తుతం భూగర్భ జలాలు పెరిగాయని, పంట పొలాలు నాశనమవుతున్నాయని.. కాలువలో మట్టి వేసి మురుగు రాకుండా వీరు అడ్డుకట్ట వేశారు. వైకాపాకు చెందిన వారి ఇళ్లనుంచి వచ్చే మురుగు బీసీ కాలనీలోని కాలువ ద్వారా వెళ్తుంది. దీంతో ఆ కాలనీవాసులు అటువైపు నుంచి మురుగు రాకుండా కాలువలో మట్టి వేశారు. ఇరువర్గాల పోరులో కాలనీలో దుర్గంధం నెలకొంది. ఇటీవల గ్రామస్థులు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా తహసీల్దారు శ్రీధర్‌మూర్తి వెళ్లి పసులూరుకు వెళ్లే దారిలో కాలువలో వేసిన మట్టిని తొలగించారు. పొలాల యజమానులు కోర్టు నుంచి స్టే తెచ్చుకుని, కాలువల్లో మట్టివేశారని గ్రామస్థులు తెలిపారు. మా కాలనీలోని మురుగు గ్రామ పరిసరాల నుంచి వెళ్లే కాలువ ద్వారా పొలాలకు పారేది. కొంతకాలంగా వెళ్లేందుకు వీలులేకుండా మట్టి వేయడంతో బీసీ కాలనీమొత్తం మురుగుతో నిండింది. దోమలు, విషపురుగులు పెరిగాయి. ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామ పరిసరాల్లోని సర్వే నెంబరు 137, 55లో మురుగు వెళ్లేందుకు మట్టికాలువ ఉండేది. కాలువ ప్రవహించే పొలాల యజమానులు మరుగునీరు, వర్షపు నీటితో భూగర్భజలాలు పెరిగాయని హై కోర్టులో కేసు వేయడంతో కోర్టు స్టే ఇచ్చింది. దీంతో కాలువ సమస్య మొదటికి వచ్చింది. సమస్యను పెద్ద మనుషులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సామరస్యంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

# ప్రకృతి ప్రకోపం.. పట్టించుకోని ప్రభుత్వం

**– రైతు వెతలు ఇంతింత కాదయా..**

అశ్వారావుపేట: చేతికందిన పంట నోటి కందని దీనస్థితి రైతుది. ఆరుగాలం కష్టం చేసినా, ఆర్థికంగా నష్టపోయినా రైతు పై అటు ప్రకృతి ప్రకోపం చూపిస్తే ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి కానరావడం లేదని సన్న చిన్న కారు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మీచౌంగ్ తుపానుకు ఉద్యాన పంటలుతో పాటు ఆహారం ధాన్యం పంటలు వరద తాకిడికి గురయ్యాయి. దీంతో దిక్కుతోచని స్థితిలో సామాన్య రైతు ఆందోళనకు గురి అవుతున్నాడు. కోతకు వచ్చిన వరి ధాన్యం కోసి నూర్పిడి చేసి రాసులుగా సిద్దంగా ఉంచి నప్పటికీ కొనుగోలు చేసేవారు లేక రోడ్లు పైనా, గృహ పరిసరాల్లో కొందరు ఆర పెడుతుండగా స్థలంలో లేని రైతులు స్మశానంలో ఆర బెట్టడం విచారకరం. అశ్వారావుపేట వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో అశ్వారావుపేట, ఊట్లపల్లి, జమ్మి గూడెం, మద్ది కొండ, అచ్యుతాపురంలలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసామని చెప్తున్నప్పటికీ నేటి వరకు ఒక్క గింజ అయినా కొనుగోలు చేసిన దాఖలాలు కనిపించడం లేదు. ఈ ఐదు పంచాయతీల పరిధిలో ఇప్పటికే సుమారుగా 90 ఎకరాల్లో పంటను కోసి ధాన్యం రాసులుగా ఉంచారు. వాస్తవానికి కొనుగోలు కేంద్రం ప్రాంగణంలోనే ఈ ధాన్యం ఆర పెట్టడానికి, తాలు తొలగించడానికి, అకాల వర్షం సంభవిస్తే రక్షణగా కప్పడానికి ఏర్పాట్లు చేయాలి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఇలాంటి సౌకర్యాలు, వసతులు లేకపోవడంతో రైతులే వారి గృహ పరిసరాల్లో, రహదారులు పై, ఎక్కడా వెసులు బాటు ఉంటే అక్కడ



ధాన్యం వొన్ను చేసుకుంటున్నారు. మంగళవారం నవతెలంగాణ పలు పంచాయతీల్లో ధాన్యం రాశులను పరిశీలించి, రైతులు బాధలు అడిగి తెలుసుకుంది. జమ్మి గూడెంలోని పలువురు గిరిజన రైతులు వారికి సరైన స్థలం లేక పొలం సమీపంలోని స్మశానంలోనే ఆర పెట్టుకుంటున్నట్లు దానపు వెంకన్న అనే రైతు తెలిపారు. మరికొందరు రైతులు రోడ్డు పై ఆరబోతకు ఉంచారు. ధాన్యం కొనుగోలు జాప్యం పై ఏఓ నవీన్ వివరణ కోరగా ధాన్యం సేకరణ, కొనుగోళ్ళు వ్యవసాయ పరపతి సంఘాలు చూస్తున్నాయని తెలిపారు. అశ్వారావుపేట పీఏసీఎస్ సీఈఓ విజయం బాబును వాకబు చేయగా వ్యవసాయ శాఖ సిబ్బంది తేమశాతం నిర్ధారించి, మాకు సిఫార్స్ చేస్తే మేము కొనుగోలు చేస్తామని అన్నారు. అటు ప్రకృతి అనుకూలించక, ఇటు ప్రభుత్వం పట్టించుకోకపోతే మా గతి ఏమిటని రైతులు మనోవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# మద్నూర్ మార్కెట్ లో పత్తి కొనుగోళ్ల బిట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**– మద్దతు ధర కంటే 100 రూపాయలు పెరిగిన పత్తి ధర,**

**– రైతులకు ఎలాంటి మోసాలు జరగకూడదు వ్యాపారులు అధికారులు సహకరించాలి ఎమ్మెల్యే,**

మద్నూర్: ఇటు తెలంగాణ అటు మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలకు పూర్తిగా సరిహద్దులు గల మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పత్తి కొనుగోళ్లలో తెలంగాణ రాష్ట్రంలో గుర్తింపు గల మార్కెట్ ఈ మార్కెట్ పరిధిలో బుధవారం నాడు పత్తి కొనుగోళ్ల బిట్లను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు ప్రారంభించారు.

కొనుగోళ్ల బీట్లు ప్రారంభంతో పత్తికి మద్దతు ధర కంటే 100 రూపాయలు అధికంగా పలికింది. మద్దతు ధర పత్తి క్వింటాలుకు 7020 రూపాయలు ఉండగా పత్తి కొనుగోళ్ల వీటిలో పత్తి ధర క్వింటాలుకు 7120 రూపాయలు పలికింది క్వింటాలుకు వంద రూపాయలు ధర పెరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పత్తి పంట రైతుల ఉద్దేశించి మాట్లాడుతూ రైతులకు పత్తి అమ్మకాల్లో ఎలాంటి మోసాలు జరగకూడదని పత్తి కొనుగోలు వ్యాపారులు సక్రమంగా కొనుగోలు జరుపుతూ సహకరించాలని అధికారులు కూడా పత్తి కొనుగోళ్లపై ప్రత్యేక దృష్టి సాదిస్తూ సహకరించాలని సూచించారు.



పత్తి కొనుగోళ్ల బిట్ల ప్రారంభోత్సవంలో ఇటీవల మద్నూర్ మార్కెట్ కమిటీకి పత్రిక పరంగా రాజీనామా చేసిన చైర్మన్ సంగమేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు మార్కెట్ కమిటీ సెక్రటరీ విట్టల్ మార్కెట్ కమిటీ సూపర్వైజర్ సత్యం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మద్దతు ధర కొనుగోలు అధికారి రెడ్డి అధికార పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యులు జి సాహెబ్ రావు జుక్కల్ జెడ్పిటిసి కుటుంబ సభ్యులు దాదారావు పటేల్ షక్కర్గ రామ్ పటేల్ హనుమాన్ స్వామి పప్పు సెట్ తమ్మేవార్ భగవాన్ సెట్ మేనూర్ గ్రామ సర్పంచ్ విట్టల్ గురూజీ గ్రామ సర్పంచ్ సంతోష్ పటేల్ మండలంలోని పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పత్తి కొనుగోలు వ్యాపారులు కమిషన్ ఏజెంట్లు మార్కెట్ కమిటీ సిబ్బంది పత్తి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడం అభినందనీయం

**– శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి**

**– ఏసీపీతో కలిసి ఆమనగల్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ**

**– సీసీ కెమెరాల పరిశీలనకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ప్రారంభం**

**– నేరాల అదుపుతో పీస్ ఫుల్ స్టేషన్ గా కితాబు**

ఆమనగల్: ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆమనగల్ పోలీస్ సర్కిల్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా స్థానిక పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లతో విధులు నిర్వహించడం అభినందనీయమని శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఏసీపీ రంగస్వామితో కలిసి ఆమనగల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈసందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ బాల్ రామ్ నేతత్వంలో స్థానిక పోలీసులు సమర్పించిన గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. అనంతరం ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రాంతాలను సీసీ కెమెరాలతో అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం ను ప్రారంభించి సీసీ కెమెరాల నిర్వాహణను డీసీపీ పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరగడం అభినందనీయం అన్నారు. ఆమనగల్



పట్టణంలో ఏసీపీ కార్యాలయం ఏర్పాటుకోసం ఉన్నత అధికారులకు నివేదికలను అందజేసినట్టు చెప్పారు. అదేవిధంగా పట్టణంలో నూతన పోలీస్ స్టేషన్ భవనంతో పాటు సీఐ, ఏసీపీ కార్యాలయాల నిర్మాణానికి కావలసిన విశాలమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా అధికారులకు నివేదించాలని ఏసీపీ రంగస్వామికి సూచించారు. శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వెళ్ళే వాహనాల రద్దీతో పాటు దినదినాభివద్ధి చెందుతున్న ఆమనగల్ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కోసం ట్రాఫిక్ పోలీసులను పురమాయిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను పరిశీలించి, నమోదైన కేసుల వివరాలను తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఏఎస్ఐలు బాల్ రెడ్డి, యాదయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# త్వరలో కొత్త రేషన్ కార్డులు

హైదరాబాద్ : వంటగ్యాస్ సిలిండర్ రూ.500కే అందజేస్తాం..రైతులు పండించిన ధాన్యానికి క్వింటాలుకు రూ.500బోనస్ అందజే స్తాం ఈ రెండు పథకాలు వందరోజుల్లో అమల్లోకి తెచ్చేందుకు కట్టుబడి ఉన్నాం అని రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రటించారు. తెలంగాణ పౌరసరఫరాల భవన్‌లో మంగళవారం నాడు ఆ శాఖ అధికారులతో మంత్రి ఉత్తమ్ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల పౌరసరఫరాల శాఖ పరిస్థితి ఆందోళనకరంగా మారిందన్నారు. రాష్ట్రంలో వానాకాలం యాసంగి సీజన్లలో ధాన్యం దిగుబడి,కొనుగోలు కేంద్రాల సేకరణ, మిల్లింగ్ సామర్థం, రైస్‌మిల్లర్ల పనితీరు , రేషన్ షాపుల ద్వారా బియ్యం పంపిణీ తదితర అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించా రు. కేంద్ర ప్రభుత్వం నుంచి తలెత్తుతున్న ఇబ్బందులు, రాష్ట్రానికి ఎఫ్‌సిఐ ద్వారా రావల్సిన బకాయిలు వంటి అంశాలపై ప్రత్యేక నివేదిక రూపొందించి ఇవ్వాలని , తాను రేపు ఢిల్లీలో కేంద్ర ఆహార పౌరసరఫరాల శాఖమంత్రి పీయూష్ గోయల్‌ను కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కో రతానని వెల్లడించారు. రాష్ట్రంలో పౌరసరఫరా వ్యవస్థను బలోపేతం చేయటంపై కేంద్ర మంత్రితో చర్చిస్తామన్నారు. పిడిఎస్ కింద పంపిణీ చేస్తున్న బియ్యం నాణ్యమైన విధంగా లేకపోవడం వల్లనే ఎక్కువమంది ఈ బియ్యాన్ని తినడంలేదని , అందుకే బియ్యం పక్కదారి పడుతున్నాయని కోళ్లపరిశ్రమకు, బీర్ ప్యాక్టరీలకు , ఇడ్లీ దోసెలకు చేరుతున్నాయని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కిలో బియ్యంపై రూ.39 ఖర్చు చేస్తున్నాయని , ఆదే ఖర్చుతో పేదలకు నాణ్యమైన బియ్యం అందజేస్తే ఈ పథకం లక్ష్యం నెరవేరుతుందన్నారు. రాష్ట్రంలో 89లక్షల రేషన్ కార్డులు ఉండగా అందులో కార్డుకు ముగ్గురు సభ్యుల చొప్పున రాష్ట్రంలో 2.80కోట్ల మందికి రేషన్ బియ్యం అందుతున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం కింద 5కిలోలు ఉచింతగా అందజేస్తుండగా, రాష్ట్రం కిలో బియ్యం కలిపి మొత్తం ఆరు కిలోలు పంపిణీ చేస్తున్నట్టు వివరించారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ సక్రమంగా నిర్వహించి వారికి సకాలంలో నిధులు అందజేయాలన్నారు. పౌరసరఫరాల సంస్థకు ఇప్పటివరకూ రూ.56వేలకోట్లు రుణాలు ఉన్నాయన్నారు. ఇందుకోసం ప్రతినెల రూ.3000కోట్లు వడ్డీలు చెల్లించాల్సివస్తోందన్నారు. ఇప్పటివరకూ పౌరసరఫరాలసంస్థ




రూ.11వేల కోట్లు నష్టాల్లో ఉందన్నారు. రైతుల నుంచి కోనుగోలు చేసిన ధాన్యంలో 88లక్షల మెట్రిక్ టన్నులు రైస్‌మిల్లర్ల దగ్గర ఉందన్నారు. వీటి విలువ రూ.18000కోట్లు చేస్తుందన్నారు. 1.17లక్షల టన్నులు కార్పోరేషన్ వద్ద ఉందన్నారు. ఇప్పుడిప్పుడే సేకరించిన ధాన్యం 30లక్షల టన్నుల మేరకు ఉందన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఇస్తున్న బియ్యం సరఫరా విషయంలో మనం మరింత పారదర్శకంగా ఉండాలని అధికారులను హెచ్చరించారు. ప్రతినెల 1.8 మెట్రిక్ టన్నుల బియ్యం ప్రజలకు ఉచితంగా ఇస్తున్నామని , కానీ ప్రజలు వాటిని ఉపయోగించుకుంటున్నారా అన్నది మనం గమనించాలన్నారు. మొక్కుబడిగా కాకుండా లోపాలు ఎక్కడ ఉన్నాయో వెతకాలన్నారు. బియ్యం పేదలకు ఎలా ఉపయోగకరమైన పథకం గా ఉంటుందో మనం అధ్యయనం చేయాలన్నారు.రాష్ట్రంలో బియ్యం లబ్దిదారుల నుంచి రాండం చెక్ చెయ్యాలని , ప్రజల నుంచి సమాచారం సేకరించాలలని ఆదేశించారు. ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఉండాలన్నారు. పేదలకు ఇస్తున్న బియ్యం వారు తినే విధంగా ఉండాలి తప్ప వేరే విదంగా దుర్వినియోగం కారాదని హెచ్చరించారు. రైస్ మిల్లర్ల నుంచి బియ్యం సేకరణలో జాప్యం ఎందుకు జరుగుతుంది అని మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో రైతుల నుంచి సివిల్ సప్లై శాఖ ద్వారా కొనుగోలు చేస్తున్న ధాన్యం వివరాలు మంత్రికి అధికారులు వివరించారు. రాష్ట్రంలో కొత్త కార్డులు మంజూరు అంశం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకోవాల్సి వుందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల సంస్థ కమీషనర్ అనిల్ కుమార్‌తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# 'చలి' నేస్తాలు

**– రోజురోజుకూ తగ్గుతున్న ఉష్ణోగ్రతలు**

**– సీజన్‌ను ఉపాధిగా మార్చుకున్న స్థానికులు, స్థానికేతరులు**

**– పరిగిలో వెలిసిన స్వెటర్ల షాపులు**

**– జోరందుకున్న స్వెటర్ల గిరాకీ**

పరిగి: శీతాకాలం వచ్చిందంటే చాలు చలి నుండి ఉపశమనం పొందేందుకు ప్రజలు వెచ్చని నేస్తాల వైపు చూస్తుంటారు. వారం రోజులుగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోతున్నాయి. దీనితో చలి తీవ్రత పెరిగింది. ఉష్ణోగ్రతలు భారీగా తగ్గడంతో ఉదయం 9 అయినా బయటికి రాలేని పరిస్థితి ఏర్పడింది. సాయంత్రం 5 గంటలు అయిందంటే చాలు ప్రజలు ఇండ్లలోకి చేరుతున్నారు. చలి నుండి ఉపశమనం పొందేందుకు ప్రజలు స్వెటర్లను కొనుక్కునేందుకు ఆసక్తి చెబుతున్నారు. పరిగి పట్టణ కేంద్రంలో చాలా మంది చిరు వ్యాపారులు ప్రధాన కూడల్లో గంజిరోడ్డులో మెయిన్ రోడ్డులో స్వెటర్ల షాపులను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ తదితర ప్రాంతాల నుండి స్వెటర్లు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. చిన్న, పెద్ద అందరికీ సంబంధించిన వివిధ రకాల స్వేటర్లు మార్కెట్‌ల్లో లభిస్తున్నాయి.

**స్వెటర్ల గిరాకీ ఊపందుకుంది**

శీతాకాలాన్నీ ఉపాధిగా మార్చుకొని చిరు వ్యాపారులు, యువకులు జీవనోపాధి పొందుతున్నారు. ఇంతకుముందు ఇతర ప్రాంతాల నుండి వ్యాపారులు వచ్చి పరిగి పట్టణ కేంద్రంలో స్వెటర్లు విక్రయించేవారు. రోజురోజుకు పెరుగుతున్న నిరుద్యోగ దృష్ట స్థానికంగా కొందరు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ వ్యాపారంపై దృష్టి పెడుతున్నారు. సీజన్ వ్యాపారంలో నష్టపోయే అవకాశం తక్కువ ఉండడంతో చాలామంది వ్యాపారులు స్టాలను ఏర్పాటుచేసి స్వెటర్లు, దుప్పట్లు అమ్ముతున్నారు. దీనితో స్వేటర్ల వ్యాపారం జోరుగా కొనసాగుతుంది.



ఉపాధి పొందుతున్న వ్యాపారులు

**జోరు అందుకున్న స్వెటర్ల గిరాకీ**

పరిగి పట్టణ కేంద్రంలో చాలావరకు స్వెటర్‌ల షాపు లు వెలిశాయి. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపోతుండడం తో స్వెటర్ల గిరాకీ ఊపందుకుంది. ముఖ్యంగా పరిగి పట్టణం నియోజకవర్గ కేంద్రం కావడంతో చుట్టుపక్కల గ్రామస్తులు, ఇతర ప్రాంతాల నుంచి వచ్చేవారు సైతం స్వెటర్లు కొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. దీనితో స్వెటర్లకు భారీ డిమాండ్ ఏర్పడింది. చిన్నపిల్లలకు, పెద్దలకు వివిధ రకాల స్వెటర్లు అందుబాటులో ఉన్నాయి. చిన్నపిల్ల ల స్వెటర్లు రూ.150 నుండి రూ.500 వరకు, మహిళల స్వెటర్లు రూ.200 నుండి 700 వరకు, మగవాళ్ళ స్వెటర్లు రూ.250 నుండి 1,000 వరకు అందుబాటులో ఉన్నాయి. అంతేకాకుండా దుప్పట్లు రూ.100 నుండి 1,000 వరకు లభిస్తున్నాయి.

**30 ఏండ్లుగా ఇదే వ్యాపారం**

30 ఏండ్ల నుండి ఇదే వ్యా పారం చేస్తూ జీవనోపాధి పొం దుతున్నాను. పరిగిలో 6 ఏండ్ల నుండి వ్యాపారం కొనసాగిస్తు న్నాను. సంవత్సరంలో 6 నెలల పాటు స్వెటర్లు, దుప్పట్లు అమ్ము తుంటాను. ఆన్‌లైన్ షాపింగ్ రావడంతో కొంత వ్యాపారం తగ్గింది. ఈ వ్యాపారంలో కాంపి టేషన్ పెరగడంతో రోజు వారి కూలి దొరుకుతుంది.

# ఆమ్రపాలికి కీలక పోస్టు?

**కేంద్ర సర్వీసులో డిప్యూటేషన్ పూర్తి కావడంతో సిఎం రేవంత్‌ను మర్యాద పూర్వకంగా కలిసి రిపోర్టు చేసిన ఐఏఎస్ అధికారి**

హైదరాబాద్: ప్రస్తుతం ఢిల్లీలోని ప్రధానమంత్రి కార్యాలయం (పిఎంఓ)లో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్న ఐఏఎస్ అధికారి కాటా ఆమ్రపాలి తెలంగాణ రాష్ట్రానికి వచ్చేందుకు రంగం సిద్ధమైంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కార్యదర్శిగా (సిఎంఓ సెక్రటరీ)గా వస్తున్నట్లు సమాచారం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2010 బ్యాచ్‌కు చెందిన ఆమె రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణ కేడర్‌కు అలాట్ అయ్యారు. ఈమె గతంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. కాటా ఆమ్రపాలి 2018 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అదనపు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్‌గా కొంతకాలం పనిచేశారు. 2019 లోక్‌సభ ఎన్నికల తర్వాత సెంట్రల్ డిప్యూటేషన్‌పై ఢిల్లీ వెళ్లిన ఆమె తొలుత (2019 అక్టోబర్ 29వ తేదీ నుంచి) కేంద్ర కేబినెట్‌లో డిప్యూటీ సెక్రటరీగా దాదాపు ఏడాది కాలం పనిచేశారు.




ఆ తర్వాత (2020 సెప్టెంబరు 14న) పిఎంఓలో డిప్యూటీ సెక్రటరీగా చేరారు. ఇటీవల కేంద్ర సర్వీసులో ఆమె డిప్యూటేషన్ పూర్తి కావడంతో రాష్ట్ర సర్వీసులో చేరనున్నారు. ఈ క్రమంలోనే సిఎం రేవంత్ రెడ్డిని ఆమ్రపాలి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆమె రిపోర్ట్ చేశారు. కాగా, ఆమెకు రేవంత్ ప్రభుత్వంలో కీలక పదవి కట్టబెట్టే ఛాన్స్ ఉందన్న టాక్ వినిపిస్తోంది.

# జెన్‌కో ఏఈ పరీక్ష వాయిదా

**త్వరలో తేదీ ప్రకటిస్తాం జెన్‌కో అధికారులు**

హైదరాబాద్: ఈ నెల 17న నిర్వహించనున్న టిఎస్ జెన్‌కో నిర్వహించినున్న ఏఈ(ఎలక్ట్రికల్,మెకానికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ సివిల్) పరీక్షను వాయిదా వేస్తున్నట్లు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అదే రోజున ఇతర ప్రభుత్వ పరీక్షల నిర్వహణ కోసం( సెప్టెంబర్ 2023లో) నోటిఫికేషన్ జారీ చేసింది.ఈ నేపథ్యంలో ఇతర ప్రభుత్వ పరీక్షలు ఉన్న నేపథ్యంలో జెన్‌కో పరీక్షను వాయిదా వేయాలని ఆర్థిక,ప్లానింగ్ విద్యుత్‌శాఖ అధికారులకు పలు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో జెనోకో ఆద్వర్యంలో నిర్వహించనున్న ఏఈ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరీక్షకు




సంబంధించిన తేదీని త్వరలో తెలియచేస్తామని ఇందుకు సంబంధించిన సమాచారాన్ని www.tsgenco.co.in అనే వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

# రెడ్డిపేటలో ఆటో డ్రైవర్ల ధర్నా

రామారెడ్డి: మండలంలోని రెడ్డి పేటలో బుధవారం ఆటో డ్రైవర్లు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. బస్సులు, వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మహిళకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం మంచి పరిణామమైన, పొద్దస్తమానం ఆటోను నడిపిస్తేనే కుటుంబ జీవనం గడుస్తుందని, ప్రయాణికులు లేక జీవనం గడపడమే గగనంగా మారిందని, నెల నెల కట్టే ఈఎంఐలు కట్టె పరిస్థితి లేదని, ఆటో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉన్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి ఆటో కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు జి స్వామి గౌడ్, సాయిరాం గౌడ్, రమేష్, రాజు, జావిద్, రాంచందర్, బీఆర్ఎస్



నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విండీస్ చేతిలో ఇంగ్లండ్ చిత్తు

వన్డే సిరీస్‌ను 2-1తో గెలిచి ఇంగ్లిష్ జట్టుకు షాకిచ్చిన వెస్టిండీస్.. టీ20 సిరీస్‌ను విజయంతో ఆరంభించి సత్తా చాటింది. బార్బడోస్ వేదికగా బుధవారం తెల్లవారుజామున జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన విండీస్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్ 19.3 ఓవర్లలో 171 పరుగులు చేసి ఆలౌట్ అయింది. ఓపెనర్లు ఫిలిప్ సాల్ట్ 20 బంతుల్లో 40, జోస్ బట్లర్ 31 బంతుల్లో 39 పరుగులతో శుభారంభం అందించగా.. మిగతా వాళ్లలో లియామ్ లివింగ్ స్టోన్(27) పరుగులు చేశాడు.

మిగతా ఆటగాళ్లు విల్ జాక్ 17, బెన్ డకెట్ 14, బ్రూక్ 1, శామ్ కరన్ 13, అహ్మద్ 1, అదిల్ రషీద్ 0, మైల్స్ 0, క్రిస్ వోక్స్ 3 నాటౌట్ గా నిలిచారు. విండ్ బౌలర్లలో ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్, అల్జారీ జోసెఫ్ చెరో మూడు వికెట్లు, రొమారియో షెఫర్డ్ రెండు వికెట్లు, హోల్డర్, అకీల్ హొసేన్‌కు తలో ఒక వికెట్ దక్కింది. లక్ష్య ఛేదనకు దిగిన వెస్టిండీస్‌కు ఓపెనర్లు బ్రాండన్ కింగ్(22), కైలీ మేయర్స్(35) మంచి ఆరంభం అందించగా.. వన్‌డౌన్ బ్యాటర్ షాయ్ హోప్ 36 పరుగులతో రాణించాడు. ఆ తర్వాతి స్థానాల్లో వచ్చిన



నికోలస్ పూరన్ 13, షిమ్రన్ హెట్‌మెయిర్ ఒక్క పరుగుకే చేసిన చివరిలో కెప్టెన్ రోవ్‌మన్ పావెల్, ఆండ్రీ రసెల్ ధనాధన్ ఇన్నింగ్స్ చెలరేగారు. పావెల్ 15 బంతుల్లో మూడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 31 పరుగులు, రసెల్ రెండు ఫోర్లు, రెండు సిక్సర్లతో 14 బంతుల్లో 29 పరుగులు చేసి జట్టును గెలిపించారు. ఈ గెలుపుతో ఇంగ్లండ్‌పై టీ20 సిరీస్‌లో వెస్టిండీస్ 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కాగా ఇరు జట్ల మధ్య గురువారం రెండో టీ20 జరుగనుంది.

# మ్యాచ్‌కు వర్షం అంతరాయం



గ్వెబెర్హా : భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండో టీ20 మ్యాచ్‌ను కూడా వరుణుడు వదిలిపెట్టడం లేదు. సెయింట్ జార్జ్స్ పార్క్ వేదికగా జరగుతున్న మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించడంతో సఫారీల ముందు 152 పరుగులు లక్ష్యాన్ని నిర్దేశించారు. ఇన్నింగ్స్‌ను 15 ఓవర్లకు కుదించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా ఫీల్డింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ దిగిన భారత్ 19.3 ఓవర్లు ముగిసే సరికి ఏడు వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. ఈ తరువాత వర్షం కురియడంతో మ్యాచ్‌కు అంతరాయం కలిగింది. వర్షం వెలిసిన తరువాత అంపైర్లు దక్షిణాఫ్రికా ముందు 152 పరుగుల లక్ష్యాన్ని ఉంచారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆదిలో భారీ దెబ్బ తగిలింది. ఓపెనర్లు జైస్వాల్, శుభ్‌ం గిల్ డకౌటయ్యారు. ఈ దశలో తిలక్‌వర్మకు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ జతకలిశాడు. 29 పరుగులు వ్యక్తిగత పరుగుల వద్ద మూడో వికెట్‌గా తిలక్‌వర్మ అవుటయ్యాడు. దీంతో సూర్యకుమార్‌కు రికు సింగ్ జతకలిశాడు. ఈ జోడీ ధాటిగా ఆడింది. దీంతో 13 ఓవరుల ముగిసే సరికి భారత్ 3 వికెట్ల నష్టానికి 122 పరుగులు చేసింది. తరువాత ఓవర్‌లోనే సూర్యకుమార్ 56 పరుగులు వ్యక్తిగత స్కోరు వద్ద నాలుగో వికెట్‌గా అవుటయ్యాడు. తరువాత వచ్చిన జితేష్ శర్మ (1), రవీంద్ర జడేజా (19), అర్షదీప్ సింగ్ (0) నిరాశ పర్చారు. ఆట ముగిసే సరికి రికూ సింగ్ 68 పరుగులుతో నాటౌట్‌గా ఉన్నాడు.

మంగళవారం రెండో టీ20లో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ చరిత్ర సృష్టించాడు.

ఈ మ్యాచ్‌లో 15 పరుగులు చేయడంతో టీ20ల్లో 2000 పరుగుల పూర్తి చేసుకున్నాడు. అలాగే బంతుల పరంగా అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత వేగంగా 2 వేల మార్కును తాకిన ఆటగాడిగా రికార్డు నెలకొల్పాడు. కేవలం 1164 బంతుల్లోనే 2000 పరుగుల సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ పేరిట ఉండింది. ఫించ్ 1283 బంతుల్లో 2000 పరుగుల మార్కును దాటాడు. అలాగే సూర్య 56 ఇన్నింగ్స్‌ల్లో ఈ మార్కును అందుకున్నాడు. భారత్ నుంచి అంతర్జాతీయ టీ20ల్లో 2 వేల పరుగులు పూర్తి చేసిన నాలుగో ఆటగాడిగా రికార్డుల్లోకెక్కాడు. విరాట్ కోహ్లి (107 ఇన్నింగ్స్‌ల్లో 4008 పరుగులు), రోహిత్ శర్మ (140 ఇన్నింగ్స్‌ల్లో 3853 పరుగులు), కేఎల్ రాహుల్ (68 ఇన్నింగ్స్‌ల్లో 2256 పరుగులు) భారత్ తరఫున ఇప్పటికే ఫీట్‌ను సాధించారు.

# దక్షిణాఫ్రికా చేతిలో భారత్ ఘోర పరాజయం

గెబ్బెగాలోని సెయింట్ జార్జ్ పార్క్ స్టేడియంలో టీమిండియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్క్రమ్ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభించిన టీమిండియాకు శుభారంభం లభించలేదు. మార్కో జాన్సెన్ వేసిన తొలి ఓవర్ 3వ బంతికి ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (0) క్యాచ్ ఔటయ్యాడు. విలియమ్స్ వేసిన బంతిని శుభమాన్ గిల్ (0) ఎల్బీడబ్ల్యూగా వదిలేశాడు. ఆ తర్వాత ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ తిలక్ వర్మ 20 బంతుల్లో 29 పరుగులు చేసినా ఎక్కువసేపు క్రీజులో లేడు. ఈ దశలో సూర్యకుమార్ యాదవ్, రింకూ సింగ్‌లు టీమిండియాకు మద్దతుగా నిలిచారు. మరోవైపు సూర్యకుమార్ యాదవ్ అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనను కనబరచగా, రింకూ సింగ్ మంచి సహకారం అందించాడు. ఫలితంగా కేవలం 29 బంతుల్లోనే సూర్యకుమార్ హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆ తర్వాత కూడా తన తుఫాన్ బ్యాటింగ్‌ను కొనసాగించిన సూర్య 36 బంతుల్లో 3 భారీ సిక్సర్లు, 5 ఫోర్లతో 56 పరుగులు చేశాడు. కెప్టెన్ పెవిలియన్ చేరగానే రింకూ సింగ్ దూకుడు మొదలుపెట్టాడు. ఆఖరి ఓవర్లలో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబర్చిన రింకూ సింగ్ 30 బంతుల్లోనే తొలి అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అర్ధ సెంచరీ తర్వాత, ఆటపై దృష్టి సారించిన రింకూ సింగ్ కేవలం 39 బంతుల్లో 2 సిక్సర్లు, 9 ఫోర్లతో 68 పరుగులు చేశాడు. దీంతో టీమిండియా 19.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసిన సమయంలో వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయింది. వర్షం ఆగిపోవడంతో దక్షిణాఫ్రికా జట్టుకు డక్‌వర్త్ లూయిస్ నిబంధనల ప్రకారం ఓవర్ తగ్గింపుతో 15 ఓవర్లలో 152 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ లక్ష్యాన్ని ఛేదించిన దక్షిణాఫ్రికా జట్టుకు రీజా హెండ్రిక్స్, మాథ్యూ బ్రెయిట్జ్కే తుఫాన్ ఆరంభాన్ని అందించారు. తొలి 2 ఓవర్లలో 38 పరుగులు చేసి భారీ ఛేజింగ్‌కు మంచి పునాది వేశాడు. శుభారంభం తర్వాత మాథ్యూ బ్రెయిట్జ్కే (17) రనౌట్ అయ్యాడు. అయితే దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్‌లు తొలి 5 ఓవర్లలో 68 పరుగులు చేసి రెచ్చిపోయారు. ఈ దశలో హెండ్రిక్స్‌తో కలిసి అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శించిన ఐడెన్ మార్క్రమ్ (30) ఔటయ్యాడు. అయితే, అప్పటికి దక్షిణాఫ్రికా



జట్టు 8 ఓవర్లలో 98 పరుగులు మాత్రమే చేసింది. ఈ దశలో టీమిండియా బౌలర్లు రీజా హెండ్రిక్స్ (49), హెన్రిక్ క్లాసెన్ (7) వికెట్‌ను చేజార్చుకున్నారు. అయితే, ఐదో వికెట్ డేవిడ్ మిల్లర్, ట్రిస్టన్ స్టబ్స్ మంచి భాగస్వామ్యాన్ని ప్రదర్శించారు. చివరకు దక్షిణాఫ్రికా జట్టు 13.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 154 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

# ఆసియా చాంపియన్‌షిప్ పోటీలకు మీరాబాయి దూరం..?

భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను గాయం నుంచి ఇంకా కోలుకోలేదు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరిలో తాష్కెంట్‌లో జరిగే ఆసియా చాంపియన్‌షిప్ పోటీలకు ఆమె దూరం కానుంది. అక్టోబర్‌లో జరిగిన హాంగ్జౌ ఆసియా క్రీడల సందర్భంగా మీరాబాయి తుంటికి గాయమైంది. దీంతో అప్పటి నుంచి ఆమె మరే టోర్నీ బరిలోనూ దిగలేకపోయింది. ఇక ప్రపంచ మాజీ చాంపియన్, టోక్యో ఒలింపిక్స్ రజత పతక విజేత అయిన మీరాబాయి మార్చిలో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. ఒలింపిక్స్ క్వాలిఫయింగ్ టోర్నీల్లో భాగమైన ప్రపంచకప్ టోర్నీతో.. ఆమె పునరాగమనం చేసేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ప్రొ కబడ్డీ లీగ్ పదో సీజన్‌లో బెంగాల్ వారియర్స్ జట్టు మూడో విజయం నమోదు చేసింది. పట్నా పైరేట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ వారియర్స్ 60-42తో గెలిచింది. వారియర్స్ తరఫున కెప్టెన్ మణీందర్ సింగ్ 15 పాయింట్లు, నితిన్ 14 పాయింట్లు స్కోరు చేశారు. ఈ




గెలుపుతో వారియర్స్ జట్టు 18 పాయింట్లతో అగ్రస్థానానికి చేరుకుంది. నేడు జరిగే మ్యాచ్‌ల్లో తమిళ్ తలైవాస్‌తో తెలుగు టైటాన్స్‌బీ బెంగళూరు బుల్స్‌తో జైపూర్ పింక్ పాంథర్స్ తలపడతాయి.

# భారీ సిక్స్‌లతో రింకూ బీభత్సం

గ్కెబెర్హాలోని సెయింట్ జార్జ్ పార్క్‌లో దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ ఓడిపోయింది. కానీ, టీమ్ ఇండియా యువ ఫినిషర్ రింకూ సింగ్ సౌతాఫ్రికా గడ్డపై తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. తన బ్యాటింగ్‌లో రింకూ కేవలం 39 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో అజేయంగా 68 పరుగులు చేసింది. దీని ద్వారా జట్టు స్కోరును 180 అంచులకు చేర్చడంలో కీలక పాత్ర పోషించాడు. రింకూ కొట్టిన రెండు సిక్సర్లు కూడా అద్భుతంగా ఉన్నాయి. వాటిలో ఒక సిక్స్ మీడియా బాక్స్ అద్దాన్ని పగులగొట్టింది. దక్షిణాఫ్రికా కెప్టెన్ ఐడెన్ మార్క్రామ్ బౌలింగ్‌లో రింకూ రెండు భారీ సిక్సర్లు బాదాడు. అందులో ఒకటి ప్రెస్ బాక్స్ అద్దానికి తగిలింది. దీంతో ఆఫ్రికాకు భారీనష్టం వాటిల్లింది. 19వ ఓవర్‌లో ఈ ఘటన జరిగింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో భారత్ 19.3 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసిన సమయంలో వర్షం జోక్యం చేసుకుంది. అనంతరం దక్షిణాఫ్రికాకు డక్‌వర్త్ లూయిస్ నిబంధన ప్రకారం 15 ఓవర్లలో 152 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించారు. ఆఫ్రికన్ జట్టు DLS పద్ధతిలో కేవలం 13.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో దక్షిణాఫ్రికా 1-0 ఆధిక్యంలో నిలిచింది. తొలి మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. సిరీస్‌లోనిమూడో మ్యాచ్ డిసెంబర్ 14న జోహన్నెస్‌బర్గ్‌లోజరగ నుంది.



# విరాట్ కోహ్లీ సరసన సూర్యకుమార్ యాదవ్




టీ20 క్రికెట్‌లో పరుగుల వర్షం కురిపిస్తోన్న మిస్టర్ 360 సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు మరో రికార్డును ఖాతాలో వేసుకున్నాడు. దక్షిణాఫ్రికాతో బుధవారం (డిసెంబర్ 12) జరిగిన 2వ టీ20 మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ 36 బంతుల్లో 3 భారీ సిక్సర్లు, 5 ఫోర్లతో 56 పరుగులు చేశాడు. దీని ద్వారా టీ20 క్రికెట్‌లో 2000 పరుగులు పూర్తి చేశాడు. తద్వారా క్రికెట్‌లో టీమిండియా తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాడి రికార్డును కోహ్లీ సమం చేశాడు. టీ20 క్రికెట్‌లో భారత్ తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాడిగా కింగ్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. విరాట్ కోహ్లీ 56 టీ20 ఇన్నింగ్స్‌ల ద్వారా 2000 పరుగులు పూర్తి చేశాడు. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా 56 ఇన్నింగ్స్‌ల ద్వారా టీ20 క్రికెట్‌లో 2000 పరుగులు పూర్తి చేశాడు. దీంతో టీమిండియా తరఫున అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన కింగ్ కోహ్లీ రికార్డును సూర్యకుమార్ సమం చేశాడు. టీ20 క్రికెట్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు చేసిన ఆటగాళ్లుగా పాకిస్థాన్‌కు చెందిన బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్‌లు ప్రపంచ రికార్డు సృష్టించారు. బాబర్, రిజ్వాన్‌లు కేవలం 52 టీ20 ఇన్నింగ్స్‌ల్లోనే 2000 పరుగులు చేయడం విశేషం. ఇక టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ తరఫున ఇప్పటి వరకు ముగ్గురు బ్యాట్స్‌మెన్ మాత్రమే 2000 లేదా అంతకంటే ఎక్కువ పరుగులు చేశారు. అటువంటి పరిస్థితిలో, సూర్యకుమార్ యాదవ్ ఈ ప్రత్యేకమైన క్లబ్‌లో చేరడానికి పెద్ద అవకాశం ఉంది. గతంలో విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, రోహిత్ శర్మ మాత్రమే ఈ ఘనత సాధించారు. ఇక ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన సూర్యకుమార్ యాదవ్ (56), రింకూ సింగ్ (68)లు టీమ్‌ఇండియాకు అద్భుత బ్యాటింగ్‌ని ప్రదర్శించారు. ఇద్దరు ఆటగాళ్లు బ్యాటింగ్ చేయడంతో భారత జట్టు 19.3 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 180 పరుగులు చేసింది. ఆ తర్వాత వర్షం కారణంగా మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. ఆపై డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో దక్షిణఫ్రికా టార్గెట్‌ను 15 ఓవర్లలో 152గా నిర్ణయించారు.

# కెరీర్ ముగించనున్న వార్నర్..

పాకిస్థాన్ జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. అక్కడ పాక్ జట్టు మూడు టెస్టుల సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్ డిసెంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ కోసం ఆస్ట్రేలియా తన ప్లేయింగ్ ఎలెవన్‌ని ప్రకటించింది. మిచెల్ జాన్సన్ నుంచి గట్టిపోటీ ఉన్నా.. డేవిడ్ వార్నర్ ఈ ప్లేయింగ్ ఎలెవన్ ఆస్ట్రేలియాలో ఆడే అవకాశం పొందాడు. డేవిడ్ వార్నర్ కెరీర్‌లో ఇదే చివరి టెస్టు సిరీస్ అని తెలిసిందే. ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌లో కెప్టెన్ పాట్ కమిన్స్‌తో పాటు డేవిడ్ వారెన్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుస్‌చాగ్నే, స్టీవ్ స్మిత్ వంటి ఆటగాళ్లను ప్లేయింగ్ ఎలెవెన్‌లో చేర్చుకుంది. అదే సమయంలో పెర్త్ పిచ్‌పై జరిగే ఈ మ్యాచ్‌లో పాక్ బ్యాట్స్‌మెన్‌ను ఓడించగల పాట్ కమిన్స్‌కు బౌలింగ్‌లో మద్దతుగా మిచెల్ స్టార్క్, జోష్ హేజిల్‌వుడ్ వంటి ఫాస్ట్ బౌలర్లు ఉన్నారు. డేవిడ్ వార్నర్, ఉస్మాన్ ఖవాజా, మార్నస్ లాబుస్చాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ, మిచెల్ స్టార్క్, పాట్ కమిన్స్, లేథన్ లియోన్, జోష్ హేజిల్‌వుడ్. ఆస్ట్రేలియాకు చెందిన ఈ ప్లేయింగ్ ఎలెవన్ చూస్తుంటే.. పాకిస్థాన్ ను ఆస్ట్రేలియా ఏమాత్రం తేలికగా తీసుకోదలు




చుకున్నట్లు కనిపిస్తోంది. పెర్త్‌లోని ఫాస్ట్, బౌన్సీ పిచ్‌పై కూడా ఆస్ట్రేలియా తన పూర్తి బలంతో కూడిన జట్టును ఉంచాలని నిర్ణయించుకోవడానికి ఇదే కారణం. అయితే, ఆస్ట్రేలియా జట్టులో చాలా మంది ప్రత్యేక ఆటగాళ్లు ఉన్నారు. ఆస్ట్రేలియా జట్టు: డేవిడ్ వార్నర్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్, మార్నస్ లాబుస్చాగ్నే, మిచెల్ మార్ష్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కారీ, పాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, జోష్ హాజిల్‌వుడ్, ఉస్మాన్ ఖవాజా, స్కాట్ బోలాండ్, లాన్స్ మోరిస్.

# ఐపీఎల్ 2024 వేలంలో 333 మంది ఆటగాళ్లు

ఐపీఎల్ 2024 వేలంలో 333 మంది ఆటగాళ్లున్యూఢిల్లీ : దుబాయ్ వేదికగా ఈ నెల 19న జరిగే ఐపీఎల్ 2024 వేలంలో పాల్గొనబోయే ఆటగాళ్ల జాబితాను ఐపీఎల్ గవర్నింగ్ బాడీ విడుదల చేసింది. ఈ వేలంలో మొత్తం 333 మంది ఆటగాళు పాల్గొననున్నారు. ఇందులో 214 మంది భారత ఆటగాళ్లు కాగా.. 119 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం జాబితాలో 116 మంది క్యాప్డ్ ప్లేయర్స్ కాగా.. 215 మంది అన్‌క్యాప్డ్ ప్లేయర్స్, ఇద్దరు అసోసియేట్ దేశాల ఆటగాళ్లు ఉన్నారు. ఈ జాబితాలో 23 మంది ఆటగాళ్లు రూ. 2 కోట్ల బేస్ ధర విభాగంలో పేర్లు నమోదు చేసుకోగా.. 13 మంది రూ. 1.5 కోట్ల బేస్ ధరలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్నారు. ఈ వేలం భారతకాలమానం ప్రకారం.. డిసెంబర్ 19న మధ్యాహ్నం 2:30 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా, 10 ఐపీఎల్ జట్లకు అవసరమైన 77 స్థానాల కోసం 333 మంది పోటీ పడనున్నారు. రూ. 2 కోట్ల బేస్ ప్రైస్‌లో హర్షల్ పటేల్, శార్దూల్ ఠాకూర్, ఉమేష్ యాదవ్ ఉన్నారు. ఇక రూ. 1.5 కోట్ల బేస్ ప్రైస్ లో 13 మంది ప్లేయర్స్ ఉండటం విశేషం. రూ. 2 కోట్ల బేస్ ప్రైస్ తో ముగ్గురు ఇండియన్స్ కాకుండా.. హ్యారీ బ్రూక్, ట్రావిస్ హెడ్, రైలీ రూసో, స్టీవ్ స్మిత్, గెరాల్డ్ కొయెట్జీ, ప్యాట్ కమిన్స్, క్రిస్ వోక్స్, జోష్ ఇంగ్లిస్, లాకీ ఫెర్గూసన్, జోష్ హేజిల్‌వుడ్, స్టార్క్, ముజీబుర్ రెహమాన్ లాంటి ప్లేయర్స్ ఉన్నారు.

**స్టార్క్, కమిన్స్ ప్రత్యేక ఆకర్షణ**

2015లో చివరిసారి ఓ ఐపీఎల్ మ్యాచ్ ఆడిన ఆస్ట్రేలియా స్టార్




పేస్ బౌలర్ మిచెల్ స్టార్క్ ఈసారి మళ్లీ ఐపీఎల్ వేలంలో తన పేరు నమోదు చేసుకున్నాడు. అతనితోపాటు వరల్డ్ కప్ గెలిచిన ఆస్ట్రేలియా టీమ్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. ఇక ఆస్ట్రేలియా కప్పు గెలవడంలో కీలకపాత్ర పోషించిన ట్రావిస్ హెడ్, న్యూజిలాండ్ ఓపెనర్ రచిన్ రవీంద్రలాంటి వాళ్లపైనా అందరి దృష్టి నెలకొంది.

**గుజరాత్ టైటన్స్ దగ్గరే ఎక్కువ డబ్బు**

ఐపీఎల్ 2024 సీజన్ కు ముందు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ముంబైకి ఇచ్చేసిన గుజరాత్ టైటన్స్ దగ్గరే అందరి కంటే ఎక్కువ డబ్బు ఉండటం విశేషం.

ఆ ఫ్రాంఛైజీ దగ్గర అత్యధికంగా రూ. 38.15 కోట్లు ఉన్నాయి. ఇక లక్నో సూపర్ జెయింట్స్ దగ్గర అందరి కంటే తక్కువగా రూ. 13.15 కోట్లు మాత్రమే ఉన్నాయి.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**